RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 166 | ఆదివారం,05, జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## రైతన్నకు రేవంత్ సర్కార్ దగా

- నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్
- రైతులకిచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్
- వేముల సహా పలువురు బీఆర్ఎస్ నేతల ధ్వజం



'రైతు భరోసాకు కోతపెట్టిన కాంగ్రెస్ సర్కారు అన్నదాతకు గుండెకోతను మిగిల్చింది.. పెట్టుబడి సాయం కింద ఏటా రూ.15 వేలు ఇస్తామని రూ.12 వేలకు కుదించి దగా చేసింది' అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రైతాంగాన్ని నమ్మించి పచ్చి మోసానికి పాల్పడ్డ సీఎం రేవంత్‌రెడ్డికి తగిన సమయంలో రైతులు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. 'ఎకరాకు రూ.15 వేలు ఇస్తామంటూ ఎన్నికల సభ ల్లో ఊదరగొడుతూ ఓట్లను కొల్లగొట్టి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి.. అదే గద్దెనెక్కినంక గద్ద లా మారి అన్నదాతలను దారుణంగా వంచిస్తున్నారని శనివారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

## రైతుల నిరసనను ముగించే ఉద్దేశం కేంద్రానికి లేదు

**-రైతు నేత రాకేష్ టికాయత్**



ఫతేహాబాద్, జనవరి 4: ఖనౌరీ సరిహద్దులో రైతులు కొనసాగిస్తున్న నిరసన నుంచి కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా లబ్ధి పొందుతోందని రైతు నాయకుడు రాకేష్ టికాయత్ ఆరోపించారు. హర్యానాలోని ఫతేహాబాద్‌లో శనివారం జరిగిన రైతుల మహా పంచాయత్‌లో ఆయ న ప్రసంగించారు. రోడ్లు మూత పడడంతో సిక్కులు(పంజాబీలు) తీవ్ర అసౌకర్యం చెందుతున్నందున రైతుల నిరసన కారణంగా పంజాబ్ ప్రభుత్వం చాలా ఇబ్బందులను ఎదుర్కొంటోందని ఆయన అన్నా రు. ఈ కారణంగానే ఖనౌరీ సరిహద్దుల్లో జరుగుతున్న నిరసనకు ముగింపు పలకాలన్న ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికి లేదని అన్నారు. ఈసా రి రైతులు ఢిల్లీ యాత్ర చేపట్టినపుడు లోపల నుంచి దేశ రాజధాని నగరాన్ని చుట్టుముట్టే బదులుగా అన్ని వైపులా నుంచి నగరాన్ని దిగ్బంధించడం కోసం కేఎంపీ ఎక్స్‌ప్రెస్‌వేను చుట్టుముడతామని ఆయన ప్రకటించారు. ప్రస్తుతానికి వివిధ ప్రదేశాలలో యునైటెడ్ కిసాన్ మోర్చా పంచాయత్‌లను నిర్వహిస్తుందని, ఢిల్లీ యాత్ర ప్రారంభం కావడానికి ముందు రైతులకు పిలుపునిస్తామని ఆయన చెప్పారు. రైతుల ఢిల్లీ యాత్రకు ఇంకా తేదీ ఖరారు చేయలేదని ఆయన తెలిపారు. రైతులు వివిధ పద్ధతులలో తమ నిరసనలు తెలియచేస్తున్నారని, ప్రస్తుతం దేశం లో దాదాపు 700 రైతు సంఘాలు ఉన్నాయని టికాయత్ చెప్పారు.

## 'అణు' శక్తిమంతుడు ఇక లేరు!



- ప్రఖ్యాత అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం కన్నుమూత
- అనారోగ్యంతో ముంబైలో తుదిశ్వాస
- రెండు పోఖ్రాన్ అణు పరీక్షల్లోనూ కీలకం
- సూపర్ కంప్యూటర్లు, నేషనల్ నాలెడ్జీ నెట్‌వర్క్‌కు సైద్ధాంతిక తోడ్పాటు
- మోదీ, చంద్రబాబు, ఖర్గే నివాళులు

భారత అణు కార్యక్రమ రూపశిల్పి రాజగోపాల చిదంబరం (88) మరణించారు. ముంబైలోని జస్‌లోక్ ఆస్పత్రిలో అ నారోగ్యంతో ఆయన శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయ న మృతిని భారత్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ (బీఏఈ) సంస్థ ధ్రువీకరించింది. భారత్ జరిపిన రెండు అణు పరీక్షల్లోనూ అణుశాస్త్రవేత్త_గా ఆయన పాలుపంచుకోవడం విశేషం. రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో 1974లో ఒకటి, మరో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సారథ్యంలో 1998లో మరొకటి జరపడం అప్పట్లో సంచలనం రేపింది. దేశంలో అణ్వాయుధ కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడంలోనూ చిదంబరం పాత్ర ఉంది.



## రైతు భరోసా 12 వేలు

- ఎకరానికి సీజన్‌కు రూ.6 వేల చొప్పున చెల్లింపు
- సాగు యోగ్యమైన భూములన్నింటికీ వర్తింపు
- భూమి లేని రైతు కుటుంబాలకు ఏటా 12 వేలు
- 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా పథకం
- రేషన్ కార్డులు లేనివారికి నూతన కార్డులు
- ఈ 3 పథకాలు ఈ నెల 26 నుంచి అమల్లోకి
- వ్యవసాయ యోగ్యం కాని భూమికి భరోసా ఇవ్వం
- గతంలో 'ధరణి' వల్ల కొన్ని భూములకు అందింది
- రెవెన్యూ సిబ్బంది గ్రామాలవారీ వివరాల సేకరణ
- క్యాబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సీఎం
- గతంలోకి వెళితే కేసీఆర్ కుటుంబానికి.. వయ్యేళ్ల జైలుశిక్ష అంటూ విమర్శ



రైతు భరోసా పథకం కింద రైతులకు ఏటా ఎకరానికి రూ. 12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. దీంతోపాటు భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు ఏటా రూ. 12 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామని తెలిపారు.

## భారత్‌లో మత విద్వేష మంటలు




- ప్రపంచంలోనే అత్యంత తీవ్రం
- 198 దేశాల్లో భారత్‌కు తొలిస్థానం
- తర్వాతి స్థానాల్లో నైజీరియా, సిరియా, పాకిస్థాన్
- వెల్లడించిన ప్యూ రీసెర్చ్ సెంటర్

సామాజిక జీవనంలో మతవిద్వేషం బుసలు కొడుతున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని ప్యూ రీసెర్చ్ సెంటర్ తాజా నివేదిక వెల్లడించింది. 2022 సంవత్సరంలో మొత్తం 198 దేశాల్లో పరిస్థితులను అధ్యయనం చేసిన ప్యూ సంస్థ తాజాగా ఆ వివరాలతో ఒక నివేదికను విడుదల చేసింది. 'సామాజిక వర్గాల మధ్య శత్రుత్వ భావన' (ఎస్‌హెచ్ఐ) ఇండెక్స్‌లో గరిష్ఠంగా 10 పాయింట్లకుగాను భారత్ 9.3 పాయింట్లతో తొలి స్థానంలో ఉందని ఈ నివేదిక తెలిపింది. తర్వాత స్థానాల్లో వరుసగా నైజీరియా (8.7), సిరియా (8.1), పాకిస్థాన్ (7.9), ఇరాక్ (7.8), ఈజిప్టు (7.4), ఆఫ్ఘనిస్థాన్ (7.3) నిలిచాయి. 7.2 పాయింట్లకన్నా ఎక్కువ ఉన్న దేశాలను సామాజిక అశాంతి అత్యధిక స్థాయిలో నెలకొన్న దేశాలుగా ప్యూ సంస్థ వర్గీకరిస్తుంది.


## దూరంతో పెరిగిన భారం 4000 కోట్లు

- 7,300కోట్లకు అంచనాలు పెంచి నగరానికి నీళ్లట!
- వ్యాప్కోస్ పేరిట కాంగ్రెస్ సర్కార్ అసంబద్ధ వాదనలు
- కాస్ట్-బెనిఫిట్ రేషియోను విస్మరిస్తున్న పాలకులు
- ఈ ప్రతిపాదనను సమర్థించలేకపోతున్న ఇంజినీర్లు
- వెయ్యి కోట్లతోనే 10 టీఎంసీలకు కేసీఆర్ ప్లాన్
- మల్లన్నసాగర్ నుంచి ఎత్తిపోతలతో నష్టమే తప్ప లాభం లేదు
- కొండపోచమ్మ నుంచైతే 65 టీఎంసీల భరోసా అంటున్న నిపుణులు
- 20 టీఎంసీలు తరలించాలంటే రూ.2 వేల కోట్ల ఖర్చు మాత్రమే
- ఏకంగా అంచనా వ్యయాన్ని 7,300 కోట్లకు పెంచిన రేవంత్ సర్కారు
- మల్లన్నసాగర్-ఘన్‌పూర్ మధ్య 100 మీటర్లకు పైగా ఎత్తిపోతలు
- కాస్ట్-బెనిఫిట్ రేషియోను విస్మరిస్తున్న అధికారులు, పాలకులు
- తాజా ప్రతిపాదనను సమర్థించలేక ఇరిగేషన్ ఇంజినీర్ల మల్లగుల్లాలు
- పైప్‌లైన్ దూరం.. అంచనా వ్యయం పెంచి హైదరాబాద్‌కు నీళ్లట!



హైదరాబాద్ మహా నగర తాగునీటి కోసం కాళేశ్వర జలాలను తరలించేందుకు కేసీఆర్ ప్రభుత్వం కొండపోచమ్మసాగర్ నుంచి నీటిని తీసుకోవాలని గతం లో నిర్ణయించింది. ప్రతిపాదనలు సిద్ధం చేయ గా కేవలం రూ.1006 కోట్లతో పది టీఎంసీల జలాలను 24 కిలోమీటర్ల దూరంలోని శామీర్‌పేట సమీపంలో ఉన్న ఘన్‌పూర్ వరకు తరలించవచ్చని అంచనాలు రూపొందించింది. అదే 20 టీఎంసీలు తరలించాలంటే రూ.2012 కోట్లు అవుతుంది. కానీ తాజాగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రెండు రోజుల కిందట 24 కిలోమీటర్ల దూరంలోని కొండపోచమ్మ సాగర్ కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 50 కిలోమీటర్ల దూ రంలోని మల్లన్నసాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు కాళేశ్వరజలాలను తరలించాలని నిర్ణయించింది. అంటే 26 కిలోమీటర్ల దూరం (దాదాపు రెట్టిం పు) పైప్‌లైన్ పొడగించారు. ఇదే కాదు.. మల్లన్నసాగర్‌కు మార్చడం వల్ల వంద మీటర్లకు పైగా నీటిని మోటర్లతో ఎత్తిపోయాల్సి వస్తుంది. ఒకవైపు పైప్‌లైన్ పొడవు పెరిగి.. లిఫ్టు భారీగా పెరగడంతో అంచనా వ్యయం రూ.2 వేల కోట్ల నుంచి దాదాపు మూడు రెట్ల వరకు పెరిగినట్టు తెలుస్తున్నది. కొండపోచమ్మసాగర్ నుంచి నీళ్లు తీసుకున్నా, మల్లన్నసాగర్ నుంచి తీసుకున్నా హైదరాబాద్ మహా నగరానికి వచ్చే ప్రయోజనం ఒక్కటే. అలాంటప్పుడు కాస్ట్–బెనిఫిట్ రేషియోను విస్మరించడం వల్ల సర్కారు ఖజానాపై ఏకంగా రూ.4 వేల కోట్ల వరకు భారం పెరుగుతున్నట్టు సమాచారం. మరి ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రతి చిన్న ప్రాజెక్టుకు కాస్ట్–బెనిఫిట్ (బీసీ) రేషియో అంటే పెట్టే ఖర్చు, వచ్చే ప్రతిఫలాన్ని బేరీజు వేసిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు మాత్రం ఆ అంశాన్నే పట్టించుకోకపోవడం వెనక మర్మమేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ మహా నగరానికి భవిష్యత్తులోనూ మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండటంతో పాటు మురికి

## శిక్ష పడ్డ అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లోకి.



**-అమెరికా చరిత్రలో ట్రంప్ 'రికార్డు'**

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పోర్న్ స్టార్ హష్ మనీ కేసులో శిక్ష ఖరారైనప్పటికీ శ్వేత సౌధంలో అడుగుపెడుతున్న తొలి నేతగా ప్రతికూల రికార్డ్ సృష్టించనున్నారు. పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ట్రంప్‌నకు శిక్ష విధిస్తానంటూ న్యూయార్క్ న్యాయమూర్తి హవాన్ మర్చన్ శుక్రవారం ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆయన శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల 20న ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనుండగా, 10వ తేదీన ఆయనకు శిక్ష విధిస్తామని మర్చన్ ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆయన జైలు శిక్ష అనుభవించకుండా, జరిమానా చెల్లించకుండా అన్ కండిషనల్ డిశ్చార్జ్‌ను అమలు చేస్తామని జడ్జి తెలిపారు. శృంగార తార స్మార్టీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారని ఆరోపణలు వచ్చాయి. 2016 ఎన్నికల్లో ఆమె దీనిపై నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇచ్చారన్నది ఆరోపణ.

# రైతు భరోసా 12 వేలు

ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఈ మూడు పథకాలను ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలు చేస్తామని ప్రకటించారు. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. సచివాలయంలోని క్యాబినెట్ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన దాదాపు మూడు గంటలపాటు మంత్రివర్గ సమావేశం జరిగింది.

అనంతరం క్యాబినెట్ భేటీ వివరాలను మంత్రులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాకు వివరించారు. సీఎం మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఈ నూతన సంవత్సరంలో మంచి జరగాలని, ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లోభాగంగా 'రైతు భరోసా' ఒకటి. దీనిపై ఎవరికి వారే ఊహించుకుని రకరకాల సమాచారంతో రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. ఆ గందరగోళాన్ని దూరం చేస్తూ రైతులకు ఒక శుభవార్త వినిపించాలని నిర్ణయించాం. 'రైతు భరోసా' పథకం కింద వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ పెట్టుబడి సాయం అందజేస్తాం. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఏటా రూ.10 వేలు ఇస్తే.. మా ప్రభుత్వ ప్రజా పాలనలో ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించింది" అని సీఎం రేవంత్ వివరించారు.

**భూమి లేనివారికి ఏడాదికి రూ.12 వేలు**

తండాలు, గూడేలు, మారుమూల పల్లెల్లో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుని జీవించే భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున సాయం చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు చెప్పారు. రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన కార్డులు ఇవ్వాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకాలన్నీ ఈ నెల 26 నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

**అలాంటి భూములకు రైతుభరోసా ఇవ్వం**

వ్యవసాయ యోగ్యంకాని భూములకు రైతు భరోసా ఇవ్వబోమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. "రాళ్లు, రప్పలు, గుట్టలు ఉన్న భూములు, రోడ్లు, మైనింగ్ కింద పోయిన భూములకు, నాలా కన్వర్షన్ కింద రియల్ ఎస్టేట్‌గా మారిన భూములకు, పరిశ్రమలకు తీసుకున్న భూములకు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసాను వర్తింపజేయం. ఇందులో ఎలాంటి గందరగోళ ఉండాల్సిన పనిలేదు. దీనికి సంబంధించి మా రెవెన్యూ అధికారులు గ్రామాలవారీగా సమాచారాన్ని సేకరించి, గ్రామసభల ద్వారా ప్రజలకు వివరిస్తారు. పరిశ్రమలుగా, రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిన, ప్రభుత్వం సేకరించిన భూములకు ఇకపై రైతు భరోసా ఇవ్వడం జరగదు. గతంలో ధరణి లోపాల వల్ల ఇలాంటి కొన్ని భూములకు కూడా రైతుబంధు సొమ్ము అందింది. ఇలాంటి భూముల విషయంలో ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వానికి ఆ వివరాలు అందించడం ద్వారా సహకరించాలని కోరుతున్నాను. ఇప్పటి ఆర్థిక పరిస్థితులు, వెసులుబాటును దృష్టిలో పెట్టుకుని గతంలో రైతుబంధు కింద ఇచ్చిన రూ.10 వేల నుంచి మా రైతు భరోసా కింద రూ.12 వేలకు పెంచాం.

అదే విధంగా భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు కూడా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం, పేదలకు పంచడం అనే భావనతో.. ఎంత వెసులుబాటు ఉంటే అంత వెసులుబాటుతో రైతులకు మేలు చేయాలన్నదే మా ఆలోచన. ఈ పథకాలను జనవరి 26 నుంచి అమలు చేయాల్సి ఉన్నందున.. ప్రస్తుతం అధికారుల వద్ద ఉన్న సమాచారం మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. గతంలో ఏం జరిగిందో వెనక్కి వెళ్లి చూస్తే... కేసీఆర్ కుటుంబం వెయ్యి సంవత్సరాల జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుంది. వాటికంటే భవిష్యత్తులో నిజమైన రైతులకు మేలు చేయాలన్నదే మా ప్రభుత్వ విధానం. వ్యవసాయ యోగ్యమైన ప్రతిఎకరాకు రైతుభరోసా వస్తుంది"అని అన్నారు.

**'పాలమూరు-రంగారెడ్డి'కి జైపాల్‌రెడ్డి పేరు**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్ర మంత్రి, దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అంతేకాకుండా జూరాల నుంచి కృష్ణా జలాలను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు తరలించడానికి వీలుగా కొత్తగా మరింత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉన్న మార్గాలు, ప్రత్యామ్నాయాలను పరిశీలించేందుకు సాంకేతిక నిపుణుల కమిటీని నియమించాలని నిర్ణయం తీసుకుంది. ఎక్కడ నీటి లభ్యత ఉంది, ఎక్కడి నుంచి ఎంత నీటిని తీసుకునే వీలుంది, ఎక్కడెక్కడ రిజర్వాయర్లు నిర్మించాలి.. అనే విషయాలతోపాటు ఇప్పుడున్న ప్రాజెక్టులకు మరింత నీటిని తీసుకునే సాధ్యాసాధ్యాలపై కమిటీ అధ్యయనం చేస్తుంది. ఇక సంగారెడ్డి జిల్లాలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టు కాలువకు మాజీ మంత్రి సిలారపు రాజనర్సింహ పేరు పెట్టాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి ఉపనది అయిన మంజీరాపై 30 టీఎంసీల సామర్థ్యంతో 1979లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా.. 1989లో నిర్మాణం పూర్తయింది.

**కారుణ్య నియామకాలకు మోక్షం..**

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర క్యాబినెట్ శనివారం ఆమోదం తెలిపింది. మొత్తం 588 కారుణ్య నియామకాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ శాఖలో పనిచేస్తూ అనారోగ్యం, ఇతర కారణాలతో 588 మంది సిబ్బంది మరణించగా.. వారి కుటుంబ సభ్యులకు ఆ ఉద్యోగాలు కల్పించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందుకు మంత్రి సీతక్క ఎంతో కృషి చేశారంటూ కారుణ్య నియామకం పొందే అభ్యర్థులు ఆమెకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ములుగు జిల్లా కేంద్రాన్ని మునిసిపాలిటీగా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీగా ఉన్న ములుగును మునిసిపాలిటీగా మారుస్తూ 2022లోనే అసెంబ్లీ తీర్మానం చేసినా.. బిల్లులో పలు లోపాలు ఉండడంతో నాటి గవర్నర్ ఆమోదించలేదు. ప్రస్తుత మంత్రివర్గం ఆ బిల్లును రీకాల్ చేసి ఆమోదం తెలపడంతో ములుగు మునిసిపాలిటీగా అవతరించేందుకు మార్గం సుగమమైంది. దీంతోపాటు ప్రస్తుతం మునిసిపాలిటీగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణాన్ని మునిసిపల్ కార్పొరేషన్‌గా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను కలిపి కొత్తగూడెం కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయనున్నారు.

**నార్లాపూర్ రిజర్వాయర్ అంచనాల సవరణకు ఆమోదం**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన 6.4 టీఎంసీల సామర్థ్యం కలిగిన నార్లాపూర్ రిజర్వాయర్ సవరణ అంచనాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలుత రూ.884 కోట్లతో దీన్ని చేపట్టగా.. ఆ తర్వాత రూ.1448 కోట్లకు సవరించారు. తాజాగా రూ.1784 కోట్ల సవరణ అంచనాలకు ఆమోదముద్ర వేశారు. ఇదే పథకంలోని ప్యాకేజీ-3 నార్లాపూర్ నుంచి ఏదులకు నీటిని తీసుకెళ్లే ఓపెన్ కెనాల్ సవరణ ప్రతిపాదనలు నిబంధనల ప్రకారం లేని క్రమంలో.. మంత్రివర్గం వాటిని తిరస్కరించింది. మరోవైపు డిండి ఎత్తిపోతల పథకంలో రూ.1788.89 కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుంచే నీటిని తరలించే(ఏదుల-డిండి) అలైన్‌మెంట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకంలో ఏదుల నుంచి శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించనున్నారు.

# రైతన్నకు రేవంత్ సర్కార్ దగా

ఎకరా కు రూ.12 వేల చొప్పున ఇస్తామని క్యాబినెట్ లో నిర్ణయించి రైతుల ఆశలను అడియాసలు చేశారని విరుచుకుపడ్డారు. కేసీఆర్ మానస పుత్రిక, ప్రపంచమే మెచ్చిన రైతుబంధు స్ఫూర్తికి వ్యతిరేకంగా మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 'భూమి కలిగిన రైతులకే కాదు.. కౌలు రైతులకూ ఏటా రూ.15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చి క్యాబినెట్‌లో ఆ ఊసే ఎత్తకుండా ధోకా చేశారని ధ్వజమెత్తారు. 'సగం మందికి రుణమాఫీ ఎగ్గొట్టి చిల్లర నాటకంగా మార్చేశారు.. బోనస్ మాటను బోగస్ చేశారు.. పంట బీమాను పత్తాలేకుండా చేశారు' అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వానకాలంలో ఎగ్గొట్టిన రైతుభరోసాతో కలిపి రూ.15 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

**నమ్మి ఓటేస్తే నట్టేట ముంచింది..**

ఎన్నికల ముందు ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ప్రస్తుతం రూ.12 వేలకు కుదించి కోతపెట్టి వారిని నట్టేట ముంచింది. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం కాదు. రైతు వంచక ప్రభుత్వం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను రేవంత్‌రెడ్డి తుంగలో తొక్కుతున్నారు. రైతు రుణమాఫీ, వానకాలం పంటకు పెట్టుబడి సాయం ఎగ్గొట్టి తీరని అన్యాయం చేశారు. ఆయనకు తగిన సమయంలో రైతులు బుద్ధి చెప్తారు. **- వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ మంత్రి**

**భరోసా కుదించడం అన్యాయం**

ఎకరాకు రూ.15 వేలు రైతుభరోసా ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి.. రూ.12 వేలకు కుదించడం తీరని అన్యాయం. సంక్రాంతికి ఇస్తామని చెప్పి జనవరి 26కు వాయిదా వేయడం సిగ్గుచేటు. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని చెప్పిన సర్కారు ఇప్పటి వరకు విధివిధానాలు ఖరారు చేయకపోవడం విడ్డూరం. బీఆర్ఎస్ ప్రభుత్వం 11 విడతల్లో రైతుబంధును ఎలాంటి షరతుల్లేకుండా అం దించింది. రేవంత్ ప్రభుత్వం కండీషన్లు పెడుతూ అన్నదాతను దగా చేస్తున్నది. **- దేవీప్రసాద్, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్**

**రైతులకు క్షమాపణ చెప్పాలి**

కేసీఆర్ రైతుబంధును ఎకరాకు కేవలం రూ.10 వేలే ఇస్తున్నారు. మేం వస్తే రూ.15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రైతుభరోసాను రూ.12 వేల చొప్పున మాత్రమే ఇస్తామని చెప్పడం బాధాకరం. అన్నదాతను మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఇది ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం. ఇప్పటికైనా రైతుల ఆగ్రహం చవిచూడక ముందే హామీ ఇచ్చిన మేరకు రూ.15 వేల చొప్పున ఇవ్వాలి. **- వై సతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్**

# 'అణు' శక్తిమంతుడు ఇక లేరు!

కేంద్ర ప్రభుత్వానికి శాస్త్రీయ ముఖ్య సలహాదారుగాను, పలు సంస్థలకు సారథిగాను 17 ఏళ్ల చిదంబరం సేవలు అందించారు.

**వైజ్ఞానిక శిఖరం..**

తమిళనాడులో 1936లో రాజగోపాల చిదంబరం జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మీరట్‌లోని సనాతన ధర్మ హైస్కూలులో పూర్తిచేశారు. చెన్నైలోని మైలాపూర్‌లోని పీఎస్ విద్యాలయంలో ఎనిమిది నుంచి ఇంటరు వరకు చదివారు. అనంతరం ప్రెసిడెన్సీ కాలేజీలో బీఎస్సీ పూర్తిచేశారు. బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో చేరి పీహెచ్‌డీ చేశారు. బాబా ఆటమిక్ రిసెర్చ్ సెంటరులో (బార్క్) 1963లో చేరి.. 1990 నాటికి ఆ సంస్థ డైరెక్టరుగా ఎదిగారు. అతిభార లోహాల భౌతికశాస్త్రం (హై ప్రెజర్ ఫిజిక్స్), పరమాణు, స్ఫటికాకార శాస్త్రం (క్రిస్టలోగ్రఫీ), మెటీరియల్ సైన్స్‌లో కొత్త కోణాలు ఆయన ఆవిష్కరించారు. వైజ్ఞానిక సముదాయానికి చెందినవారి అవగాహనను ఆయన పరిశోధనలు విస్తృతం చేశారు. భారత్‌లో మోడ్రన్ మెటీరియల్ సైన్స్‌కు ఆయన ఆద్యుడు. ఇంధనాలు, ఆరోగ్య సంరక్షణబీ వ్యూహాత్మక రంగంలో స్వీయసమృద్ధి వంటి అంశాల్లో తిరుగులేని ఆవిష్కరణలు ఆయన అందించారు. ఆయనను ప్రపంచ స్థాయి భౌతిక శాస్త్రవేత్తగా పరిగణించేవారు. దేశీయ పద్ధతుల్లో సూపర్ కంప్యూటర్లను అభివృద్ధి చేయడంలోనూ, నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్ ఏర్పాటులోను సైద్ధాంతిక సహకారం అందించారు. జాతీయాభివృద్ధికి వైజ్ఞానిక, సాంకేతిక జ్ఞానాన్ని జోడించాలని గట్టిగా కోరుకున్నవారిలో ఆయన ముఖ్యుడు. ఆయనను 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ పురస్కారాలు వరించాయి. పలు విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో ఆయనను సత్కరించాయి.

**ప్రముఖుల నివాళులు**

భారత అణు కార్యక్రమ నిర్మాణంలో ప్రధాన భూమిక చిదంబరం పోషించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ వైజ్ఞానిక, వ్యూహాత్మక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఆయన అత్యుత్తమ భాగస్వామ్యం అందించారని కొనియాడారు. దేశం నిర్వహించిన రెండు అణు పరీక్షల్లో ఆయన పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అలాంటి శాస్త్రవేత్తను కోల్పోవడం విచారకరమని 'ఎక్స్'లో పేర్కొన్నారు. అణుశక్తి కమిషన్ సారథిగా పలు వ్యూహాత్మక అస్త్రాలను మనకు ఆయన అందించారని కేంద్రం వైజ్ఞానిక, సాంకేతిక మంత్రిత్వ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. అద్భుతమైన వైజ్ఞానిక మేధస్సును దేశం కోల్పోయిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. వైజ్ఞానిక, సాంకేతిక క్షేత్రాల్లో చిదంబరం విశిష్ట వ్యక్తి అని, ఆయన చొరవతోనే వ్యూహాత్మక రంగంలో భారత్ స్వయంశక్తిని సంతరించుకున్నదని అణుశక్తి విభాగం కార్యదర్శి అజిత్‌కుమార్ మొహంతీ కొనియాడారు. అసంఖ్యాక శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను నడిపించిన నిబద్ధ మార్గదర్శి, స్ఫూర్తిదాయక నాయకుడు, వైతాళికుడి రూపంలో చిదంబరం సదా గుర్తుండిపోతారని అణుశక్తి కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.

# దూరంతో పెరిగిన భారం 4000 కోట్లు

కూపంగా మారిన మూసీని ప్రక్షాళన చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తరలించాలని గత కేసీఆర్ ప్రభుత్వమే నిర్ణయించింది. ఈ మేరకు కాళేశ్వరం పథకం రూపకల్పనలోనే ఇందుకు అన్నిరకాల వెసులుబాట్లు కల్పించింది. హైదరాబాద్ నగర తాగునీటి కోసం ఏటా 30 టీఎంసీల కేటాయింపును కాళేశ్వరం డీపీఆర్‌లోనే పొందుపరిచింది. కాగా ఎల్లంపల్లి జలాశయం నుంచి నగరానికి మొదటి దశలో గోదావరిజలాల తరలింపు కొనసాగుతున్నది. ఈ పథకం కింద ఏటా 10 టీఎంసీల జలాలను వాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రెండో దశలో కూడా మరో పది టీఎంసీల గోదావరి జలాలను తరలించి, హైదరాబాద్ మహా నగరవాసులకు అందించేందుకు కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను కూడా తయారు చేసింది. కాళేశ్వరం పథకంలో 15 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న కొండపోచమ్మ సాగర్ నుంచి గ్రావిటీపైనే ఈ జలాలను మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సమీపంలోని ఘన్‌పూర్ వద్దకు తరలించి, శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించే సాంకేతిక అంశాలన్నీ అందులో ఉన్నాయి. అందుకే కొండపోచమ్మసాగర్ నుంచి సాగునీటి కోసం నిర్మించిన 127 కిలోమీటర్ల సంగారెడ్డి కాల్వ డిజైన్‌లోనే హైదరాబాద్ తాగునీరు, మూసీ ప్రక్షాళన కోసం కాళేశ్వర జలాల మళ్లింపునకు ముందుచూపుతో చర్యలు చేపట్టారు.

# సైనిక వాహనం బోల్తా నలుగురు జవాన్ల మృతి

శ్రీనగర్: జమ్ము కశ్మీర్‌లోని బండీపురా జిల్లాలో శనివారం అదుపు తప్పిన సైనిక ట్రక్ కొండపై నుంచి దొర్లిపడడంతో నలుగురు జవాన్లు మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు.సదర్ కూట్ పయన్ సమీపంలో మలుపు వద్ద ఈ ప్రమాదం జరిగింది. కాగా, డిసెంబర్ 24న పూంచ్ జిల్లాలో ఓ సైనిక వాహనం 350 అడుగుల లోతైన లోయలో దొర్లిపడిన ప్రమాదంలో ఐదుగురు సైనికులు మరణించగా మరో ఐదుగురు గాయపడిన విషయం తెలిసిందే.



# మణిపూర్ మిలిటెంట్లకు స్టార్‌లింక్ ఇంటర్నెట్!




న్యూఢిల్లీ : మణిపూర్‌లో హింసకు పాల్పడుతున్న మిలిటెంట్లు అక్రమంగా 'స్టార్‌లింక్' ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారని తెలుస్తున్నది. 'ది గార్డియన్' పత్రిక వార్తా కథనం ప్రకారం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ అంతరిక్షం నుంచి ఇంటర్నెట్ సదుపాయాన్ని అందిస్తున్నది. భారత్‌లో స్టార్‌లింక్‌కు అనుమతి లేదు.అయితే, మయన్మార్‌లో మాత్రం అనుమతి ఉన్నట్టు గార్డియన్ పేర్కొన్నది. మణిపూర్‌కు సరిహద్దునే మయన్మార్ ఉండటంతో మిలిటెంట్లు స్టార్‌లింక్ ఇంటర్నెట్ వినియోగించుకోగలుగుతున్నారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్‌లో ఏడాదిన్నరగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# భారత్‌లో మత విద్వేష మంటలు

మతం కారణంగా ఒక వర్గం ప్రజల్ని వేధింపులకు గురి చేయటం, మూకదాడులు జరపటం, ఉగ్రవాదం, మిలిటెంట్ చర్యలు, మతమార్పిళ్లపై ఉద్రిక్తతలు, మతపరమైన సంకేతాలు, వేషధారణపై ఆంక్షలు వంటి అంశాల ప్రాతిపదికన ఎస్‌హెచ్‌ఐ ఇండెక్స్‌లో దేశాలకు స్కోరు కేటాయిస్తారు. ఒక నిర్దిష్ట మతంపై లేదా కొన్ని మతాలపై ప్రభుత్వం నిర్బంధం విధించే అంశం ఆధారంగా ప్యూ సంస్థ జీఆర్ఐ అనే మరో ఇండెక్స్‌ను రూపొందించింది. ఈ ఇండెక్స్‌లో భారత్ పరిస్థితి కొంత మెరుగ్గానే ఉన్నట్లు తెలిపింది. జీఆర్ఐ ఇండెక్స్‌లో 10 పాయింట్లకుగాను భారత్‌కు 6.4 స్కోరు చేసింది. 6.6 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు ఉన్న దేశాలను అత్యధిక ప్రమాదంలో ఉన్న దేశాలుగా ప్యూ వర్గీకరిస్తుంది. వీటిలో 8.4 పాయింట్లతో ఈజిప్టు తొలిస్థానంలో నిలవగా.. తదుపరి స్థానాల్లో ఆఫ్ఘనిస్థాన్ (8.2), ఇరాన్ (8.2), సిరియా (7.9), ఇండొనేషియా (7.9) ఉన్నాయి. ఎస్‌హెచ్‌ఐ, జీఆర్ఐ ఇండెక్స్‌లు రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటే.. 25 దేశాల్లో పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని తెలిపింది. వాటిలో భారత్, నైజీరియా, సిరియా, పాకిస్థాన్, ఇరాక్ తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. 62్న దేశాల్లో జీఆర్ఐ, ఎస్‌హెచ్‌ఐ స్కోరు తక్కువగా లేదా సాధారణ స్థాయిల్లో ఉంది. వీటిలో కెనడా, దక్షిణ కొరియా తదితర దేశాలున్నాయి. 16్న దేశాల్లో జీఆర్ఐ చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ ఎస్‌హెచ్‌ఐ తక్కువగా ఉంది. అంటే, ప్రభుత్వ ఆంక్షల తీవ్రత అధికం కానీ, ప్రజల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు లేవు. ఈ దేశాల్లో చైనా, క్యూబా ఉన్నాయి. 10్న దేశాల్లో జీఆర్ఐ తక్కువగా ఉన్నప్పటికీ.. ఎస్‌హెచ్‌ఐ ఎక్కువగా నమోదైంది. అంటే, ప్రభుత్వ ఆంక్షలు లేకపోయినా మైనారిటీల మీద విద్వేషం ఎక్కువగా ఉన్నాయి. ఇటువంటి దేశాల్లో బ్రెజిల్, ఫిలిప్పీన్స్ మొదలైనవి ఉన్నాయి.

**ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకర పరిస్థితి**

2021తో పోల్చితే జీహెచ్‌ఐ అత్యధికం నుంచి అధికం ఉన్న దేశాల సంఖ్య 55 నుంచి 59కి పెరిగింది. కాగా, 2007లో ప్యూ తన సర్వే నివేదికలను విడుదల చేయటం ప్రారంభించినప్పుడు.. ప్రపంచంలో 40 దేశాలు మాత్రమే మతపరమైన వివక్ష, ఉద్రిక్తతలు అత్యధికంగా ఉన్న జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వాటి సంఖ్య 45కి పెరిగింది. కాగా, మతపరమైన సమూహాలపై ప్రభుత్వ పరంగా ఆంక్షలు ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయాయని, 198 దేశాలకుగాను 186 దేశాల్లో ఈ పరిస్థితి ఉందని ప్యూ నివేదిక వెల్లడించింది. అమెరికాకు చెందిన ప్యూ రీసెర్చ్ సెంటర్ వివిధ దేశాల్లో పరిస్థితులను సామాజిక అంశాలవారీగా విశ్లేషించి నివేదికలు విడుదల చేస్తుంది.

# సంపాదకీయం

## కలకలం రేపుతున్న హెచ్ఎంపివి వైరస్

గత ఐదేళ్లుగా కరోనా మహమ్మారి మిగిల్చిన గాయాలను ప్రపంచ మానవాళి మరువక ముందే చైనాలో మరో వైరస్ విస్తరిస్తూ అంటువ్యాధిగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, బలహీన రోగనిరోధకశక్తిగల వర్గాలపై తన ప్రభావాన్ని చూపుతూ మరో ప్రజారోగ్య విపత్తుగా మారవచ్చని వార్తలు గుప్పుమంటున్న వేళ ఆ వైరస్ ప్రభావాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవడం మనకు తప్పనిసరి అవుతున్నది. వైరస్‌ల పుట్టిల్లుగా మారిన చైనాలో కరోనా బయటపడి ప్రపంచ మానవాళిని కుదిపేస్తూ, లక్షల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటూ, కోట్ల మందిని ఆసుపత్రుల పాలు చేసింది. అదే తరహాలో నేడు మరో వైరస్ "హ్యుమన్ మెటా న్యూమో వైరస్, హెచ్ఎంపివి"ను చైనా ప్రపంచానికి బహుమతిగా ఇవ్వనుందన్న వార్తలు ప్రపంచ మానవాళిని భయం పెడుతున్నాయి. భారత కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి, ప్రభావాలను నిశితంగా పరిశీలిస్తూ దేశ ప్రజల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నాలు చేస్తున్నది.

హెచ్ఎంపివి అంటువ్యాధి ప్రభావంతో 14 ఏండ్ల లోపు, ముఖ్యంగా 5 ఏండ్ల లోపు పిల్లల్లో తీవ్రమైన శ్వాస సంబంధ సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు గమనించారు. ఈ వైరస్ సోకిన వ్యక్తుల్లో దగ్గు, జ్వరం, నాసల్ కంజెషన్(ముక్కు దిబ్బడా), శ్వాస తేలికగా ఆడకపోవడం, గొంతు నొప్పి, ఇతర శ్వాస ఇబ్బందులు, బ్రాంకైటిస్, న్యూమోనియా లాంటి అనారోగ్య లక్షణాలు బయట పడుతున్నట్లు గమనించారు. తొలి సారి రెండు దశాబ్దాల క్రితం 2001లో నెథర్‌ల్యాండ్స్‌లో కనుగొన్న ఈ వైరస్ కేసులు 2011–12లో అమెరికా, కెనడా, యూరోప్ దేశాల్లో కూడా నమోదు అయినట్లు తెలుస్తున్నది. "న్యూమోవిరిడే" కుటుంబానికి చెందిన "సింగిల్–స్ట్రాండెడ్ (ఏక చిక్కుకుపోయిన) ఆర్ఎన్ఏ (రైబో న్యూక్లిక్ ఆసిడ్)" శ్వాస సంబంధ వైరస్ ఒక ఏడాది లోపు వయస్సు కలిగిన చిన్నారుల్లో కూడా గమనించడం జరిగింది. ఈ వైరస్ వ్యాప్తి గురించి వెంటనే భయపడవలసిన అవసరం లేదని వైద్య వర్గాలు భరోసా ఇస్తున్నప్పటికీ కరోనా మహమ్మారి చేదు అనుభవం మానవాళిని భయకంపితులను చేస్తున్నది. హెచ్ఎంపివి వైరస్ చికిత్సకు ప్రత్యేకమైన "ఆంటీ–వైరల్ డ్రగ్స్ లేదా టీకా మందు" నేడు అందుబాటులో లేవని, అన్ని వయస్సుల వారికి ఈ వైరస్ సోకే అవకాశం ఉందని తెలుపుతున్నారు. ఫ్లూ–లాంటి అనారోగ్య సమస్యలు బయట పడుతున్న ఈ వేళల్లో ఈ వైరస్ సోకిన 3 నుంచి 6 రోజుల్లో తన ప్రభావాన్ని చూపవచ్చని వివరిస్తున్నారు. హెచ్ఎంపివి వైరస్ ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాప్తి చెందుతున్నట్లు గమనించారు. హెచ్ఎంపివి సోకిన వ్యక్తులు దగ్గడం, తుమ్మడం ద్వారా తుంపర్ల రూపంలో మరొకరికి సోకుతుంది. వైరస్ సోకిన వ్యక్తి నుంచి బయట పడే ద్రవాలను లేదా వ్యక్తులను ఇతరులు తాకడం. పీల్చడం, కరచాలనం చేయడం, ఆ ద్రవాలు పడిన ప్రదేశాలను ఇతరులు తాకడం, వారి ముక్కు/నోరు/నేత్రాలను తాకడం మొదలైన కారణాలతో హెచ్ఎంపివి ఇతరులకు సోకుతుంది. ఈ విషయాలను గమనిస్తూ కరోనా కాలంలో పాటించిన నియమనిబంధనలను (భౌతిక దూరాలు పాటించడం, క్వారంటైన్, మాస్కులు, సానిటైజర్లు) కూడా ఇప్పుడు పాటించవలసి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. శీతల వాతావరణంలో సులభంగా వ్యాప్తి చెందగల హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి భారత్ లాంటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే దేశాల్లో కొంత నెమ్మదిగా విస్తరించవచ్చని అంటున్న విషయాలు మనకు కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇప్పటికీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎలాంటి హెచ్చరికలు చేయలేదని, అంత భయపడవలసిన ప్రమాదం ఏదీ లేదని వైద్య ఆరోగ్య వర్గాలు ధైర్యాన్ని అందిస్తున్నారు. అయినప్పటికీ "వ్యాధి చికిత్స కన్న వ్యాధి నివారణ మిన్న" అనే నినాదాన్ని గుర్తుంచుకొని మన జాగ్రత్తల్లో మనం ఉందాం, మన ఇంట్లోని పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల విషయంలో జాగ్రత్తగా ఉందాం. చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం, ప్రమాదం విరుచుకుపడక ముందే జాగ్రత్తలు తీసుకుందాం.

# శేషప్రశ్న



**కొన్ని ముద్రణ తప్పులు రాకూడదంటే ఇలా మళ్ళీ అవే ప్రశ్నలను గణిత గుర్తులు లేకుండా రాస్తాను. తికమక పడకూడదని.**

2025 x 2026 x 2027 ని 25 తో భాగిస్తే వచ్చే శేషం ఏమిటి?

2025, 2026, 2027 లను గుణించి వచ్చిన సంఖ్యను 25 తో భాగిస్తే వచ్చే శేషం ఏమిటి?

2025 ం 2026 ం 2027 ని 25 తో భాగిస్తే వచ్చే శేషం ఏమిటి?

2025, 2026, 2027 లను కూడించి వచ్చిన సంఖ్యను 25 తో భాగిస్తే వచ్చే శేషం ఏమిటి?

29996224275833 ఒక ప్రధాన సంఖ్య . అంటే ప్రైమ్ నెంబర్ అన్న మాట.

29996224275833 ను అదే సంఖ్యతో 29996224275834 సార్లు గుణించి ....వచ్చిన సంఖ్యను 12 తో భాగిస్తే వచ్చే శేషం ఏమిటి?

ఇది మరియు ఇలాంటి భాగహార ప్రక్రియలో శేషం కనుక్కునే ప్రశ్నలు చాలా పోటీ పరీక్షల (విద్యా ప్రవేశం, ఉద్యోగం)లో తప్పకుండ అడుగుతుంటారు.

ఇవి చిన్న పరిశీలన పై ఆధార పడి ఉంటాయి . ఆ పరిశీలన పై చాలా భాజనీయతా సూత్రాలు కూడా ఆధార పడి ఉన్నాయి. అంటే శేష ప్రశ్నకు సంబంధించిన ఆ పరిశీలన అర్థం చేసుకుంటే, తెలిస్తే భాజనీయతా సూత్రాలన్నీ తెలిసినట్టే.

అసలు భాజనీయతా సూత్రం అంటే ఏమిటి?

భాజనీయతా సూత్రాలు:ఒక సంఖ్య మరో సంఖ్య చే భాగింపబడుతుందో లేదో (భాగహారం చేయకుండానే) తెలుసుకొనుటకు ఉపయోగపడుతాయి .

ఉదాహరణకు 2 భాజనీయతా సూత్రం: ఒక సంఖ్య భాగించబడాలంటే ఆ సంఖ్య చివరి అంకె 0, 2, 4, 6, లేదా 8 అయిఉండాలి. 26890 సంఖ్య 2 చే భాగించబడుతుంది ఎందుకంటే ఆ సంఖ్య చివర 0 ఉంది. అదేవిధంగా 345 సంఖ్య 2 చే భాగించబడదు ఎందుకంటే ఆ సంఖ్య చివర 5 ఉంది.

3 భాజనీయతా సూత్రం: ఒక సంఖ్య లోని అంకెల మొత్తం 3 చే భాగింపబడిన ఆ సంఖ్య 3 చే భాగింపబడుతుంది.

4 భాజనీయతా సూత్రం: ఒక సంఖ్య లోని చివరి రెండు అంకెలతో ఏర్పడిన సంఖ్య 4 చే భాగింపబడిన ఆ సంఖ్య 4 చే భాగింపబడుతుంది.

5 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య లోని చివరి అంకె 0 లేదా 5 అయినఆ సంఖ్య 5 చే భాగింపబడుతుంది.

6 భాజనీయతా సూత్రం: ఒక సంఖ్య 2, 3 భాజనీయతా సూత్రాలు పాటించిన 6 చే భాగింపబడుతుంది.

7 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య లోని చివరి అంకెను 2 తో హెచ్చించి మిగిలిన సంఖ్య లోనుంచి తీసివేయగా వచ్చు సంఖ్య 7 చే భాగింపబడిన ఆ సంఖ్య 7 చే భాగింపబడుతుంది.

8 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య లోని చివరి మూడు అంకెలతో ఏర్పడిన సంఖ్య 8 చే భాగింపబడిన ఆ సంఖ్య 8 చే భాగింపబడుతుంది.

9 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య లోని అంకెల మొత్తం 9 చే భాగింపబడిన ఆ సంఖ్య 9 చే భాగింపబడుతుంది.

10 భాజనీయతా సూత్రం: ఒక సంఖ్య లోని ఒకట్ల స్థానం లోని సంఖ్య సున్న(0) ఐన ఆ సంఖ్య 10 చే భాగింపబడుతుంది.

11 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య లోని కుడి వైపు రెండు అంకెలను మిగిలిన సంఖ్యలకు కలుపగా వచ్చు సంఖ్య 11 చే భాగింపబడిన ఆ సంఖ్య 11 చే భాగింపబడుతుంది

12 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య 3, 4 భాజనీయతా సూత్రాలు పాటించిన 12 చే భాగింపబడుతుంది.

13 భాజనీయతా సూత్రం:చివరి అంకె ను 4 హెచ్చించి మిగిలిన సంఖ్యలకు కలుపగా వచ్చు సంఖ్య 13 చే భాగింపబడిన ఆ సంఖ్య 13 చే భాగింపబడుతుంది.

14 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య 2, 7 భాజనీయతా సూత్రాలు పాటించిన 14 చే భాగింపబడుతుంది.

15 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య 3, 5 భాజనీయతా సూత్రాలు పాటించిన 15 చే భాగింపబడుతుంది.

16 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య లోని చివరి నాలుగు అంకెలతో ఏర్పడిన సంఖ్య 16 చే భాగింపబడిన ఆ సంఖ్య 16 చే భాగింపబడుతుంది.

17 భాజనీయతా సూత్రం:చివరి అంకె ను 5 తో హెచ్చించి మిగిలిన సంఖ్య నుంచి తీసివేయగా వచ్చు సంఖ్య 17 చే భాగింపబడిన ఆ సంఖ్య 17 చే భాగింపబడుతుంది.

18 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య 2, 9 భాజనీయతా సూత్రాలు పాటించిన 18 చే భాగింపబడుతుంది.

19 భాజనీయతా సూత్రం:చివరి అంకెను 2 తో హెచ్చించి మిగిలిన సంఖ్యతో కలుపగా సంఖ్య 19 చే భాగింపబడిన ఆ సంఖ్య 19 చే భాగింపబడుతుంది.

20 భాజనీయతా సూత్రం:ఒక సంఖ్య 4, 5 భాజనీయతా సూత్రాలు పాటించిన 20 చే భాగింపబడుతుంది.

నేను పైన చెప్పిన భాజనీయతా సూత్రాలన్నీ నేను చెప్పిన శేష ప్రశ్న కు సంబంధించిన పరిశీలన నుంచి వచ్చినవే. ఇంకా ఇలాంటి భాజనీయతా సూత్రాలను ఏ సంఖ్య కయినా కనుకోవచ్చు ఆ పరిశీలన వాడి.

శేష ప్రశ్న అని తెలుగులో ఇంకో అర్థంలో కూడా వాడుతారు.


శేష ప్రశ్న అంటే మిగిలిన ప్రశ్న, అత్యుత్తమ ప్రశ్న, పరిష్కారం కాని సమస్య, జవాబు దొరకని ప్రశ్న.

ఒక ప్రశ్న కొందరికే శేషప్రశ్నగా ఉండవచ్చు. దేవుడున్నాడా అనే ప్రశ్నకి ఆస్తికుల వద్ద ఉన్నాడని, నాస్తికుల వద్ద లేదని జవాబు వుంది. ఎటూ తేల్చుకోలేని వాళ్లకు మాత్రమది శేష ప్రశ్నే.

కానీ నేను అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఉన్నాయి. అంతే కాకుండా, మనం ఆ సమాధానాలు కనుక్కోవచ్చు కూడా. కనుక్కోవడానికి ప్రయత్నించండి. మెదడుకు పదును పెట్టండి.

(రచయిత – 'సమం విద్యాశ్రమం' వ్యవస్థాపకులు. డీ ఆర్ డీ ఓ శాస్త్రజ్ఞునిగా, బహుళ జాతీయ పరిశోధనా సంస్థ కార్య నిర్వాహక అధికారిగా , ఇంజినీరింగ్ కళాశాలలో ఆచార్యునిగా పనిచేసి ఇప్పుడు విద్యారంగ అభివృద్ధి కొరకు పని చేస్తున్నారు.

పదో తరగతిలో 1978 లో రాష్ట్ర స్థాయిలో స్థానం సంపాదించి జాతీయ ప్రతిభా ఉపకారవేతనం – నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ – సాధించారు. విద్యార్థులకు మార్గదర్శనం, పాఠశాలల్లో, కళాశాలల్లో ఉపాధ్యాయ శిక్షణ మరియు సంబోధాత్మక ప్రసంగాలు చేస్తున్నారు.)



సీతా రామ రాజు సనపల
7259520872

# వెన్నెముకకు గాయం పక్షవాతానికి దారి తీస్తుందా?

వెన్నెముక పూర్తిగా తెగిపోయినా, పక్షవాతానికి గురైనా తిరిగి నడవగలిగేలా చేసే అత్యంత ఆధునిక వైద్య చికిత్సలు కూడా ఉన్నాయి. 1997 ప్రాంతంలో మోటార్ బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇటలీ యువకుడు మైఖేల్ రొక్కాటి తన వెన్నుపూస పూర్తిగా దెబ్బతినడంతో పక్షవాతానికి గురయ్యాడు. కాళ్లలో స్పర్శ కోల్పోయాడు. స్విట్జర్లాండ్‌లో దీనికి శస్త్రచికిత్స చేసిన డాక్టర్లు ఆయన వెన్నుముకలో ఎలక్ట్రికల్ ఇంప్లాంట్ అమర్చడంతో మెదడు నుంచి ఆగిపోయిన సంకేతాలు తిరిగి పని చేయడం ప్రారంభించాయి. కాళ్ల వరకు సంకేతాలు అందగలిగాయి. దీంతో తిరిగి కోలుకుని నడవగలిగాడు. మైఖేల్ ఇంతవేగంగా కోలుకోవడాన్ని చూసి ఆయనకు శస్త్రచికిత్స చేసిన డాక్టర్లే ఆశ్చర్యపోయారు. వెన్నుపాము అనేది నాడీ వ్యవస్థలోని నరాలు, కీళ్లు, కండరాలు, స్నాయు వు, అస్థిపంజరాలతో కూడిన కేంద్ర నాడీ మండలానికి చెందిన సంక్లిష్టమైన అనుసంధాన వ్యవస్థ. సన్నగా, పొడవుగా, గొట్టం మాదిరిగా ఉండి మెదడు నుంచి సందేశాలను శరీరమంతటికీ పంపిస్తుంది. అలాగే బాహ్యశరీరం నుంచి సందేశాలను మెదడుకు పంపుతుంది. సాధారణంగా మనకు వెన్నునొప్పి వస్తుంటుంది. వెన్నుపాము నుంచి ఉద్భవించిన నరాలు కాళ్లలోకి, మోచేతుల్లోకి ప్రయాణించి శరీరంలోని వివిధ విభాగాలకు నొప్పిని వ్యాపింప చేస్తుంటాయి. జీవితంలో ప్రతి పది మందిలో తొమ్మిది మంది పెద్దవాళ్లకి, అలాగే ప్రతి పది మంది శ్రామికుల్లో ఐదు మంది, ప్రతి సంవత్సరమూ వెన్నునొప్పితో బాధపడుతుంటారని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ నొప్పి తీవ్రమైనప్పుడు వైద్యులను సంప్రదించవలసి ఉంటుంది. అలాగే వెన్నుకు గాయమైనా శరీర వ్యవస్థకు, మెదడుకు ఇబ్బంది కలుగుతుంది. వెన్నుముక గాయం ఒక్కోసారి పక్షవాతానికి దారి తీస్తుంది. కాళ్లూ చేతులు పక్షవాతానికి గురైతే మనిషిలో చలనం క్షీణిస్తుంది. మల, మూత్ర విసర్జనలపై నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. లైంగిక చర్యలో మార్పు వస్తుంది. వెన్నుముక గాయమైన వారిలో మానసిక, ఉద్రేక, సామాజిక రుగ్మతలు కూడా వస్తుంటాయి. బ్రిటన్‌లో దాదాపు 50,000 మంది వెన్నుముక గాయంతో బాధపడుతున్నారు. ఏటా మరో 2500 మంది ఈ జాబితాలో చేరుతున్నారు. వెన్నుముక గాయాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు, హింసాత్మక దాడులు, క్రీడలు, ఒక ఎత్తైన ప్రదేశం నుంచి జారిపడడం తదితర సంఘటనల వల్ల సంభవిస్తుంటాయి.

నేషనల్ హెల్త్ సర్వీసెస్ మార్గదర్శకాల ప్రకారం ఈ రోగులకు తరచుగా మానసిక ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి. ఈ రోగులను గుర్తించిన తరువాత రెండేళ్ల వరకు ప్రతి ఆరుమాసాలకు మానసిక ఆరోగ్య పరీక్షలు చేయించాలని సూచిస్తున్నారు.

కానీ అలా జరగడం లేదని వైద్యనిపుణులు చెబుతున్నారు. శారీరక ఆరోగ్యం గురించే ఈ పరీక్షలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఈ రెండేళ్ల కాలం వీరికి ఏమాత్రం సరిపోదని, జీవితాంతం పరీక్షలు చేయించాలని సీనియర్ వైద్యులు సూచిస్తున్నారు. వీల్ ఛైర్లకే పరిమితమైన ఈ రోగుల్లో చాలా మందికి మానసిక ఆరోగ్యాన్ని పరీక్షించడానికి స్పెషలిస్టు సైకోథెరపిస్టు అవసరమని వైద్య నిపుణులు కొత్త మార్గదర్శకాల్లో వివరిస్తున్నారు. వెన్నుముక గాయానికి గురైన వారిలో పక్షవాతం రెండు రకాలుగా ఉంటుంది. టెట్రాప్లెజియా, పారాప్లెజియా అనే రెండు విధాలైన పక్షవాతం లక్షణాలు కనిపిస్తాయి. టెట్రాప్లెజియా అంటే క్వాడ్రిప్లెజియా అని కూడా వ్యవహరిస్తుంటారు. ఇందులో భుజాలు, చేతులు, కడుపు, కాళ్లు, కటి అవయవాలు పక్షవాతానికి గురవుతుంటాయి. పారాప్లెజియాలో కడుపులోని అన్ని అవయవాలు, కాళ్లు, కటి అవయవాలు పక్షవాతానికి గురవుతుంటాయి. అయితే చేతులు మాత్రం పక్షవాతానికి గురికావు. శరీరంలో నరాల స్థాయిని, గాయం పూర్తిగా మానడాన్ని వైద్యులు తరచుగా పరీక్షిస్తుంటారు. వెన్నుముక గాయం వల్ల చలనం కోల్పోతుంటారు. స్పర్శ జ్ఞానంలో మార్పు లేదా కోల్పోవడం జరుగుతుంది. వేడి, చల్లదనం, స్పర్శ కోల్పోవచ్చు. మల, మూత్ర విసర్జన నియంత్రణ కోల్పోవచ్చు. అసంకల్పిత చర్యలు, సంకోచాలు పెరుగుతాయి. వెన్నుపాములోని నరాల పోగులు దెబ్బతినడం వల్ల బాధ, ఏదో కుట్టుతున్నట్టు అనిపిస్తుంటుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటాయి. దగ్గు లేదా ఊపిరితిత్తుల్లో కఫం చేరినట్టు అవుతుంది. సాధారణంగా వెన్నుముకకు మామూలు గాయం అయితే ఒకంతట తెలియదు. తీవ్రస్థాయిలో ఉంటేనే తెలుస్తుంది. వెన్నుముక గాయపడడానికి, వైద్య చికిత్స అందించడానికి మధ్య ఉన్న సమయం చాలా కీలకమైనది. గాయాల స్థాయిని తెలుసుకుంటే సాధ్యమైనంతవరకు కోలుకునే పరిస్థితిని గుర్తించవచ్చు. గాయపడిన వ్యక్తిని కదిలించరాదు. దానివల్ల శాశ్వత పక్షవాతం, ఇతర తీవ్ర పరిణామాలు సంభవించవచ్చు. మెడకు రెండు వైపులా భారీ టవల్స్ ఉంచాలి. అత్యవసర వైద్యం అందేవరకు తల, మెడ, కదపకుండా ఉంచాలి. వెన్ను నొప్పితో పాటు మూడు రకాల క్యాన్సర్ల ఇతర లక్షణాలు కనిపించవచ్చు. వెన్నుముక క్యాన్సర్ సంకేతాలలో తిమ్మిరి, బలహీనత, చేతులు, కాళ్లలోసమన్వయ లోపం, పక్షవాతం కూడా ఉంటాయి. మూత్రాశయ క్యాన్సర్ ఉంటే మూత్ర విసర్జన సమయంలో రక్తం, నొప్పి, ఎక్కువగా ఉంటాయి. వెన్నుపాము రుగ్మతలు, క్షీణత నిర్ధారించడానికి వైద్య పరీక్షలున్నాయి. వెన్నుముక పగుళ్లు, కణుతులు తనిఖీ చేయడానికి ఎక్స్ రే, ఎంఆర్ఐ, సిటిస్కాన్ పరీక్షల్లో వెన్నుముకపై ఉన్న ఒత్తిడి తెలుస్తుంది. మైలోగ్రఫీ వల్ల వెన్నుముక స్థానం, అసాధారణతల ఉనికిని గుర్తించవచ్చు. కచ్చితమైన నరాల మూలాన్ని గుర్తించడానికి ఎలక్ట్రోమియోగ్రామ్ పరీక్షలున్నాయి. వెన్నునొప్పి తీవ్రతను బట్టి నివారించే స్పైరల్ ఫ్యూజన్, ఫోరమినోటమీ, డిస్సెక్టమీ, డిస్క్ మార్పిడి, ఇంటర్ లామినార్ ఇంప్లాంట్, వంటి అనేక రకాల సర్జరీలు అమలులో ఉన్నాయి.

వెన్నెముక పూర్తిగా తెగిపోయినా, పక్షవాతానికి గురైనా తిరిగి నడవగలిగేలా చేసే అత్యంత ఆధునిక వైద్య చికిత్సలు కూడా ఉన్నాయి. 1997 ప్రాంతంలో మోటార్ బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇటలీ యువకుడు మైఖేల్ రొక్కాటి తన వెన్నుపూస పూర్తిగా దెబ్బతినడంతో పక్షవాతానికి గురయ్యాడు. కాళ్లలో స్పర్శ కోల్పోయాడు. స్విట్జర్లాండ్‌లో దీనికి శస్త్రచికిత్స చేసిన డాక్టర్లు ఆయన వెన్నుముకలో ఎలక్ట్రికల్ ఇంప్లాంట్ అమర్చడంతో మెదడు నుంచి ఆగిపోయిన సంకేతాలు తిరిగి పని చేయడం ప్రారంభించాయి. కాళ్ల వరకు సంకేతాలు అందగలిగాయి. దీంతో తిరిగి కోలుకుని నడవగలిగాడు. మైఖేల్ ఇంతవేగంగా కోలుకోవడాన్ని చూసి ఆయనకు శస్త్రచికిత్స చేసిన డాక్టర్లే ఆశ్చర్యపోయారు. ఇప్పటివరకు మొత్తం తొమ్మిది మందికి ఎలక్ట్రికల్ ఇంప్లాంట్‌ను డాక్టర్లు అమర్చగలిగారు. ప్రస్తుతం ఈ ఎలక్ట్రికల్ ఇంప్లాంట్ ద్వారా నడవగలిగే వరకు పురోగతి కనిపిస్తోంది. కానీ వెన్నెముకని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి కావలసిన వైద్యం ఇంకా అభివృద్ధి చెందవలసి ఉంది. అందుకు స్టెమ్‌సెల్ థెరపీ (మూలకణాలతో చికిత్స) పద్ధతులు సాయపడవచ్చు. కానీ ఇంకా అవి పరిశోధనా క్రమంలోనే ఉన్నాయి. జీవితాన్ని మెరుగుపర్చడానికి ఇదొక సానుకూల ముందడుగే అయినప్పటికీ, ఈ టెక్నాలజీని రోజువారీ జీవితంలో ఉపయోగించడం తేలికైన విషయం కాదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణలో అందాల పక్షులు

పర్యావరణానికి ఇంద్రధనుస్సు రంగుల అందాలను అద్దుతూ, ఆకాశ మార్గాన కలియ తిరుగుతూ, జీవ జాతిలో ప్రత్యేకతను సంతరించుకున్న పక్షులు విశ్వ జీవరాసులతో సహజీవనం చేస్తూ, మానవాళి జీవితాలతో అనుబంధాన్ని పెంచుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10,000 రకాల పక్షి జాతులు అడవుల్లో, మానవ ఆవాసాల్లో సంచరిస్తున్నాయి. దురదృష్టకరంగా పక్షి జాతిలో కొన్ని రకాలైన పక్షులు అంతరించే అంచున ఉన్నట్లు, కొన్ని రకాలైన పక్షులు అంతరించిపోయాయనే వార్త మానవాళికి హెచ్చరికగా నిలుస్తున్నది. మిలియన్ల పక్షులను వేటగాళ్లు, స్మగ్లర్లు, గిరిజన జాతులు తమ స్వలాభం కోసం పట్టుకొని ఆహారం లేదా అవయవాల నిమిత్తం చంపి వేయడం గమనిస్తున్నాం. పక్షుల వల్ల జీవ వైవిధ్య పరిరక్షణ, ఫలదీకరణానికి అవసరమైన పుప్పొడి వితరణ, విత్తనాలను విస్తరించడం, పంటలకు హాని చేసే క్రిమి కీటకాలను అదుపు చేయడం, వ్యాధుల కట్టడి, సాదు పక్షులతో సంబరాలు, పక్షి ఈకలతో వస్తువుల తయారీ, ఆహార పదార్థాలు, వార్తాహరులు, పర్యావరణ సమతుల్యత లాంటి ప్రధానమైన ప్రయోజనాలు ఉన్నాయి. జాతీయ పక్షుల దినం–2025:

పర్యావరణ పరిరక్షణలో పక్షుల ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడానికి ప్రతి ఏట 05 జనవరి రోజున "జాతీయ పక్షుల దినం (నేషనల్ బర్డ్స్ డే)" పాటించడం 2002 నుంచి ఆనవాయితీగా మారింది. పక్షుల ఆవాసాల విధ్వంసం, అక్రమ వ్యాపారం కోసం వేట, వాతావరణ ప్రతికూల మార్పులను అవగాహన పరచడానికి ఈ వేదిక ఎంతగానో ప్రయోజకారిగా నిలుస్తున్నది. పక్షుల సంరక్షణకు జీవ వైవిధ్యానికి విడదీయరాని సంబంధం ఉన్నది. జాతీయ పక్షుల దినం రోజున పక్షుల పార్కుల సందర్శన, పక్షులకు ఆహార వేయడం, పక్షుల కిలకిలారావాలను వినడం, పక్షుల సంరక్షణ ప్రాధాన్యాన్ని వివరించే ఆర్ట్స్ పోటీలు నిర్వహించడం, పక్షులకు సంబంధించిన పుస్తకాలు చదవడం, అరుదైన పక్షి జాతులను గూర్చి తెలుసుకోవడం జరుగుతుంది. భారత్‌లో పక్షుల పరిరక్షణ చర్యలు: భారతీయ సంస్కృతిలో పలు రకాలైన పక్షి జాతులను ప్రత్యేక స్థానం కల్పించబడింది. భారత జాతీయ పక్షిగా అందమైన నెమలికి ప్రత్యేకత కల్పించబడింది. భారత దేశవ్యాప్తంగా పక్షుల సంరక్షణ చర్యల్లో భాగంగా 72 పక్షుల అభయారణ్యాలు 1,120 రకాల పక్షిజాతులకు ఆవాసాలుగా విలువైన పాత్రను పోషిస్తున్నాయి. పక్షుల సంరక్షణ రంగంలో తన జీవితాన్ని అర్పించి కృషి చేస్తున్న పక్షి ప్రేమికులు అనేకులు ఉన్నారు. వీరిలో అగ్రగణ్యుడిగా డా సలీం అలీ నిలిచి 'బర్డ్‌మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరు తెచ్చుకున్నారు. భారతీయ సంస్కృతిలో గరుడ, గండబేరుండ, పావురాలు, నెమలి, జటాయువు, హంస, రామచిలుక లాంటి పలు రకాలైన పక్షులు పురాణ ఇతిహాసాల్లో పూజ్యనీయ స్థానాన్ని ఆక్రమించడం హర్షదాయకం. పక్షులకు సంబంధించిన ఆసక్తికర అంశాలు: పెంగ్విన్ పక్షులు ఎగురలేనప్పటికీ, అవి నీటిలో అద్భుతంగా ఈదగలవు. గుడ్లగూబలు తమ తలను 270 డిగ్రీలు తిప్పి వెనుక ఉన్న దృశ్యాలను చూడగలవు. పక్షి జాతిలో అత్యంత పెద్దదైన ఉష్ట్రపక్షి ఎగరలేదు, కాని గంటకు 60 మైళ్ల వేగంతో పరుగెత్తగలవు. హమ్మింగ్ బర్డ్ మాత్రమే వెనుక వైపుకు ఎగురగలుగుతూ, సెకనుకు 80 సార్లు రెక్కలు కొట్టగలవు. ఫ్లెమింగో పక్షులు తమ ఆహారం నుంచి పింక్ రంగును పొందగలుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10,000 పక్షి జాతుల్లో 900 రకాల వరకు అంతరించే ప్రమాదంలో నిలిచాయని, కనీసం నాలుగు రకాల పక్షి జాతులు ఇప్పటికే అంతరించి పోయాయని తెలుస్తున్నది. మానవ సమాజానికి దగ్గరగా నివసిస్తున్న పక్షి జాతులతో పాటు అడవుల్లో నివసించే అరుదైన పక్షులను కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రతి ఒక్కరు తెలుసుకుందాం, అందమైన పక్షులను అపురూపంగా చూసుకుందాం.

# స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయం



శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో నలబై రోజుల పాటు కఠినమైన నియమాలు, దీక్షలో వుండే అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం హర్షణీయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లోని క్యాంప్ కార్యాలయం నందు శనివారం శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి సభ్యులు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మెమెంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి అన్నదాన సేవాసమితి సభ్యులు యర్రంశెట్టి ఉపేందర్, గొట్టిపర్తి శ్రీకాంత్, వెంపటి పురుషోత్తం, రాచకొండ కృష్ణ, పుట్ట కిషోర్, మేరెడ్డి ప్రకాష్, మైలార్ శెట్టి కృష్ణ, కుమ్మరికుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కోతి మాధవి



తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా కోతి మాధవి నియామకం అయింది. హైదరాబాదులో సావిత్రిబాయి పూలే 104వ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు బత్తుల సోమయ్య లు నియమించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర మహిళా కార్యదర్శులు గా తండు దేవిక, దేప సరిత, గూడూరు ఉమారాణి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమను నియమించిన తెలంగాణ ఉద్యమకారుల వేదిక జేఏసీ రాష్ట్ర కమిటీ, తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా కమిటీ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు అమలయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

# ఆల శశివర్ధన్ రెడ్డి చిత్రపటానికి నివాళులు.

-మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి.



దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి ప్రథమ వర్ధంతి శనివారం రోజు భూత్పూరు మండలం అన్నసాగర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్వగృహంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అన్న ఆల శశివర్ధన్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మరియు దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

## నిషేధిత చైనా మాంజా ను అమ్మిన వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు ..

- మరిపెడ సీఐ రాజ్ కుమార్ ఎస్ ఐ సతీష్



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని షాపులలో ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా అమ్మకాలను తనిఖీ చేసిన మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ ఎస్ ఐ సతీష్ గౌడ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి మండలం లో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ కు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

# మద్దిరాల నూతనకల్ మాల మహానాడు కమిటీ లు



సూర్యాపేట జిల్లా కన్వీనర్ వీర్జాల వేణు బలరాం ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ చింతపల్లి శేఖర్, ఆధ్వర్యంలో మద్దిరాల మండల కేంద్రంలో నూతనకల్ మండలం మరియు మద్దిరాల మండలం కన్వీనర్లు మరియు గ్రామ శాఖ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ కట్ట సైదులు జిల్లా కో కన్వీనర్ కట్ల మురళి జిల్లా కోకన్వీనర్ బోయిల్ల అఖిల్, గంట యాకుబ్, జిల్లా సూర్యాపేట జిల్లా మాల మహానాడు మహిళ అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, జిల్లా మహిళా కోకన్వీనర్ కంచి సరిత, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొట్టే నాగేంద్ర, బొప్పని కవిత, తిరుమలగిరి మండల కన్వినర్ గంట సందీప్, పెరుమాళ్ళ జానీ, నూతనకల్ మండల కన్వీనర్ గా గోరంట్ల శ్రీను, మద్దిరాల మండలం కన్వీనర్ గా ఉబ్బని రఘుపతి, నూతనకల్ మండలం మహిళా కన్వీనర్ గా బొయిల్ల అరుణ, ఎన్నుకున్నారు.

# ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్ కు ఎంపిక ఆర్కే విద్యార్థి




ఆర్కే డిగ్రీ కాలేజ్ లో ఎన్సిసి క్యాడెట్ గా ఉన్న శ్రీకాంత్ ఇటీవల నిర్వహించిన అనేక క్యాంపుల్లో పాల్గొని ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీకి చేరుకున్న శ్రీకాంత్ ఎన్సిసి డైరెక్టరేట్ లో రిపోర్ట్ చేశారు. ఈనెల 26న న్యూఢిల్లీలో జరగనున్న రిపబ్లిక్ డే పరేడ్లో ఇతర క్యాడేట్స్ తో కలిపి పార్టిసిపేట్ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆర్కే సీఈఓ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమమైన విద్యతో పాటు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అండ్ కల్చరల్ ఈవెంట్స్ లో మరియు ఇతర ఫైన్ ఆర్ట్స్ లో సపోర్ట్ చేస్తూ సరియైనటువంటి శిక్షణ ఇస్తున్నామని, వారు వారి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ అత్యుత్తమ విజయాలు సాధిస్తున్నారని ఈ సందర్భంగా శ్రీకాంత్ అర్ డి పరేడ్ కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి, ఎన్సీసీ ఆఫీసర్ దినేష్ కు అభినందనలు తెలియజేశారు. ఆర్ కే సి ఇ ఓ డాఎఎ జెపాల్ రెడ్డితో పాటు ప్రిన్సిపల్స్ సైదయ్య, దత్తాత్రి, నవీన్ కుమార్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్ , వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# కొనసాగుతున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. తమ డిమాండ్ల ను పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు మరిపెడ మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు వెల్లుట్ల నారాయణ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెంచిన హమాలీ రేట్ల జీఓను వెంటనే అమలు చేయాలని, 410 జిఓ ప్రకారం హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రతి హమాలి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు వెంటనే ఇవ్వాలని, దిగిపోయిన హమాలికి వెంటనే పించన్ ఇవ్వాలన్నారు. గోదాంలో పనిచేసే హమాలికి ఏదైనా దెబ్బ తగిలితే వెంటనే భీమా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు పి.వెంకన్న, కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, కోశాధికారి అంజి, సభ్యులు కార్తీక్, వెంకటేష్, వెంకన్న, బద్రు, హనుమంతు, వెంకన్న, వీరన్న, రమేష్, మధు, రమేష్, ఎల్. వెంకన్న, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చి 4వ స్థానంలో నిలిచిన లక్ష్మినారాయణ



10 కిలోమీటర్ల రన్నింగ్ పోటీలో కామారెడ్డి జిల్లా తరపున ఉత్తమ ప్రతిభ కనబర్చిన గెరిగంటి లక్ష్మినారాయణ 11వ తెలంగాణ స్టేట్ నేషనల్ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ ఆత్లేంటిక్ చాంపియన్ షిప్ – 2025 పోటీల్లో భాగంగా ఈరోజు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో భాగంగా ఈరోజు ఉదయం జరిగిన 10 కిలోమీటర్ల రన్నింగ్ పోటీలో పాల్గొన్న గెరిగంటి లక్ష్మినారాయణ కామారెడ్డి జిల్లా తరపున 45ం వయస్సు వారిలో 10 కిలోమీటర్ల దూరాన్ని 47 నిమిషాల్లో కంప్లీట్ చేసి రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న 33 జిల్లాల వారిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 4వ స్థానంలో నిలిచారు

# ఇసుక డంపులు సీజ్.!



మరిపెడ మండలంలోని ఆనకట్ట తండా శివారులో అక్రమంగా నిల్వ చేసిన 115 ట్రిప్పుల ఇసుక డ%ా%పు లనుసీజ్ చేసినట్లు మరిపెడ తాసిల్దార్ సైదులు తెలిపారు. త్వరలోనే వేలం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణాకు తావులేదని ఏదైనా అవసరం ఉంటే సంప్రదించి అనుమతులు వచ్చాకే ఇసుకను తీసుకువెళ్లాలని సూచించారు. కేసు నమోదు చేసినట్టు సతీష్ తెలిపారు.

# స్పీకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు..



నూతన సంవత్సర సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ –స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి.


# కొత్త మాధవ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ప్రారంభం

- క్రీడాకారులకు హెల్మెట్ ల పంపిణీ కార్యక్రమం



చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కల్యాణ్ రావు ఆహ్వానం మేరకు వేలటూర్ గ్రామానికి వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ రావడం జరిగింది. కేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ప్రారంభం మరియు దీపావళి సందర్భంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో విజేతలకు హెల్మె%శీ%ట్ లను జిల్లా ఎస్పీ గిరిధర్ మరియు కేఎంఆర్ ట్రస్ట్ చైర్మెన్ కొత్త కల్యాణ్ రావు చేతులమీదుగా బహుకరించడం జరిగింది. తన తండ్రి గారి జ్ఞాపకార్థం 2021 ఆగస్టు లో కొత్త మాధవ రావు చారిటబుల్ ట్రస్ట్ ను కొత్త కల్యాణ్ రావు ఏర్పాటు చేసి సమాజ సేవ చేస్తున్నారు. ముఖ్యంగా చదువు విషయంలో చిన్నంబావి మండలం లో ప్రతి సంవత్సరం అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నారు. వెలటూర్ హైస్కూల్ ప్రైమరీ స్కూల్ లో 5 మంది విద్య వాలంటీర్ లను ఏర్పాటు చేసి వారికి ట్రస్ట్ ద్వారా గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుంది. నేరాలను, అరికట్టేందుకు గ్రామస్తుల కోరిక మేరకు 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. చెల్లెపాడ్ లో సీసీ కెమెరా ఏర్పాటు చేసి వాటిని గ్రామ పంచాయతీకి మరియు పోలీసు స్టేషన్ కు అనుసంధానం చేయడం జరిగింది. వేల్లటూరు గ్రామ ప్రజలకు త్రాగు నీటి కోసం ఆర్ ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడంతో నీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక భగీరథ ప్రయత్నం చేసి కృష్ణ నదీ తీరంలో బోర్లు వేసి 3 కిలోమీటర్లు మేర పైప్ లైన్ వేసి ప్రతి ఇంటికి అవసరాలకు నిరు అందిస్తున్నారు. కోటి 50 లక్షల రూపాయలతో జమ్ములమ్మ దేవాలయం నిర్మాణం, ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు మండలం లోనే కాక అనేక చోట్ల దేవాలయాల నిర్మాణాలకు చేయూత అందించారు. అనాధ పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయాన్ని చేస్తుంది. సమాజం లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్పి గిరిధర్ పాల్గొన్నారు. సీఐ కృష్ణయ్య, ఎస్సై జగన్మోహన్, ఎంఈ ఓ గణేష్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్



రూరల్ క్యాంప్ ఆఫీసులో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలపడం జరిగింది. ఇందులో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, బద్దం రామచందర్ రెడ్డి, గాలి పల్లి భానుచందర్ ఉన్నారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన : ఎంపీడీవో ప్రవీణ్ కుమార్





హసన్ పర్తి మానవ వనరుల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ను హసన్ పర్తి మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టి నరేష్ మాట్లాడుతూ ఎస్.ఎస్.ఏ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన సానుకూలంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కోశాధికారి పి. నాగరాజు కార్యవర్గ సభ్యులు సిహెచ్ రాధాకృష్ణ,కే యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఆర్ టి ఎ మెంబర్ గా దూట రాజేశ్వర్ నియామకం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు రవాణా శాఖలో జిల్లాల వారిగా ఆర్ టి ఎ మెంబర్లను ప్రభుత్వం నియమించింది. అదేవిధంగా శనివారం ఆదిలాబాద్ జిల్లాకు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం లక్కారం కు చెందిన దూట రాజేశ్వర్ ను, ఆర్ టి ఎ మెంబర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు.





# బిజినెస్








## విదేశీ మారకం నిల్వల్లో ఆగని పతనం

భారత విదేశీ మారకం నిల్వల పతనం కొనసాగుతోంది. వరుసగా నాలుగో వారంలోనూ క్షీణించాయి. ప్రస్తుత ఏడాది డిసెంబర్ 27తో ముగిసిన వారంలో మారకం నిల్వలు 4.1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.35వేల కోట్లు విలువ) తరిగిపోయి 640.28 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. దీంతో ఎనిమిది నెలల కనిష్టానికి పడిపోయినట్లయ్యిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఓ రిపోర్ట్‌లో తెలిపింది. అంతకు ముందు మూడు వారాల్లో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 13.7 బిలియన్ డాలర్లు పైగా క్షీణించాయి. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 85 దిగువకు పడిపోవడంతో విదేశీ మారకం నిల్వలపై ఒత్తిడి తీవ్రంగా పెరిగింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల భారీగా తరలిపోవడంతో పాటుగా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో జిడిపి వృద్ధి దాదాపు రెండేళ్ల కనిష్టానికి దిగజారడం, రూపాయి విలువ పడిపోవడం విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నెలాఖరులో పారెక్స్ రిజర్వ్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి. కేవలం గడిచిన మూడు నెలల్లోనే రూ.5.20 లక్షల కోట్ల విలువ చేసే 65 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడం ఆందోళనకరం. డిసెంబర్ 27 నాటి వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 551.9 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. బంగారం రిజర్వులు 541 మిలియన్ డాలర్లు తగ్గి 66.268 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) వద్ద భారత్ రిజర్వ్ నిల్వలు యథాతథంగా 4.217 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు భారీగా క్షీణించనున్నాయి. దీంతో విదేశీ రుణాలు, వాణిజ్య చెల్లింపులకు కటకట ఏర్పడే ప్రమాదం ఉంది.

## పూర్తి స్థాయి బడ్జెట్ ఎప్పుడు ప్రవేశపెడతారు?



మూడు సారి మోడీ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు పూర్తి స్థాయిలో యూనియన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఎన్నికలకు ముందు మధ్యంత బడ్జెట్ ప్రవేశపెట్టగా, ఇప్పుడు పూర్త స్థాయిలో బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇటీవలి సంవత్సరాల సంప్రదాయాన్ని అనుసరించి ఫిబ్రవరి 1, 2025న కేంద్ర బడ్జెట్ 2025 పార్లమెంట్‌లో సమర్పించే అవకాశం ఉంది. ప్రభుత్వం నుండి అధికారిక ధృవీకరణ లేనప్పటికీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మోడీ 3.0 ప్రభుత్వం రెండవ పూర్తి స్థాయి బడ్జెట్‌ను వచ్చే నెల మొదటి తేదీన ప్రవేశపెట్టే అవకాశం ఉంది. యూనియన్ బడ్జెట్ 2025 ప్రకటన భారతీయ స్టాక్ మార్కెట్ ఫిబ్రవరి 1న శనివారం అయినప్పటికీ తెరిచి ఉంటుంది .యూనియన్ బడ్జెట్ సమర్పణ కారణంగా, ఎక్స్ఛేంజ్ ఫిబ్రవరి 1, 2025న ప్రత్యక్ష ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తుందని ఎక్స్ఛేంజీలు సర్క్యులర్‌లో పేర్కొన్నాయి. అన్ని శని, ఆదివారాల్లో భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలు సాధారణంగా మూసి ఉంటాయి. గతంలో శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భాలు ఉన్నాయి. ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు కేంద్ర బడ్జెట్ 2025ను సమర్పించే అవకాశం ఉంది. ఇది ఆరు వార్షిక, రెండు మధ్యంతర బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన మంత్రి.. ఇప్పుడు మరోసారి బడ్జెట్ సమర్పించనుంది. యూనియన్ బడ్జెట్ 2025 సమీపిస్తున్న కొద్దీ, ఆదాయపు పన్ను మినహాయింపు కోసం జీతాలు తీసుకునే వ్యక్తులలో అంచనాలు పెరుగుతున్నాయి. వార్షిక బడ్జెట్ ఆధారిత పన్ను మార్పులు తరచుగా దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికకు అంతరాయం కలిగిస్తాయని టాక్స్‌పానర్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో సుధీర్ కౌశిక్ పేర్కొన్నారు. పొదుపు చేయని వారి కోసం ఖర్చును ప్రోత్సహించడానికి కొత్త పన్ను విధానం రూపొందించబడినప్పటికీ, పొదుపుపై ??దృష్టి సారించిన పన్ను చెల్లింపుదారులు కూడా వారి ప్రస్తుత ప్రణాళికలను కొనసాగించడానికి అనుమతించడం చాలా కీలకమన్నారు. భవిష్యత్ ఆర్థిక బాధ్యతలను పరిష్కరించేందుకు పన్ను చెల్లింపుదారులు, వారి సలహాదారులు తమ అవసరాలకు సరిపోయే విధానాన్ని ఎంచుకోవాలన్నారు. లేకుంటే పన్ను విధానం ఈ ఎంపికను బలహీనపరుస్తుందని, మరింత ప్రజాస్వామ్య విధానం పన్ను చెల్లింపుదారులు తమకు ఏది ఉత్తమమో నిర్ణయించుకోవడానికి అనుమతిస్తుందన్నారు.

## నూతన కనిష్టానికి రూపాయి



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించి.. నూతన రికార్డ్ కనిష్టానికి పడిపోయింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ నాలుగు పైసలు పతనమై డాలర్‌తో 85.79 కనిష్ట స్థాయికి దిగజారింది. భారత కరెన్సీ చరిత్రలోనే ఇది మరో అత్యంత కనిష్టం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ బలహీనంగా ప్రారంభమై.. ఇంట్రాడేలో ఏకంగా 85.80 రికార్డ్ కనిష్ట స్థాయిని తాకింది. గురువారం సెషన్‌లోనూ 11 కోల్పోయి 85.75 వద్ద ముగిసింది. డిసెంబర్ 27న ఇంట్రాడేలో 85.80 కనిష్టాన్ని తాకి.. జీవితకాల కనిష్టాన్ని చవి చూసింది. దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, పేలవ ఎగుమతుల తీరు, దిగుమతులు పెరగడం తదితర అంశాలు రూపాయి విలువను క్షీణించేలా చేస్తున్నాయి.

## పీఎఫ్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్.




భారతదేశంలోని ఉద్యోగులకు పీఎఫ్ ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యంగా పదవీ విరమణ తర్వాత ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలను కల్పించేందుకు ఈపీఎఫ్ఓ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అయితే తాజాగా ఈపీఎఫ్ఓ గురించి కేంద్రం కీలక ప్రకటన చేసింది.

ఈపీఎఫ్ఓ చందాదారులకు కోసం ఈ ఏడాది మే-జూన్ నాటికి కొత్త ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) మొబైల్ అప్లికేషన్, డెబిట్ కార్డ్ సౌకర్యాన్ని అందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవియా ఇటీవల విలేకరులకు తెలిపారు. ఈపీఎఫ్ఓ 3.0 కోసం ఇప్పటికే ఉన్న ఈపీఎఫ్ఓ 2.0 ఐటీ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈపీఎఫ్ఓ 3.0 యాప్ మే-జూన్ నాటికి ప్రారంభించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ యాప్ ద్వారా చందాదారులు బ్యాంకింగ్ సౌకర్యాలను పొందవచ్చని, ముఖ్యంగా విత్‌డ్రా చేసుకోవడం మరింత సులువు అవుతుందని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలను వినియోగదారులకు అందబాటులోకి తెచ్చేందుకు ఆర్బీఐ, ఆర్థిక మంత్రిత్వ శాఖల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలు సఫలం అయిత ఇకపై చందాదారులు డెబిట్ కార్డుల ద్వారా ఏటీఎం నుంచి ఈపీఎఫ్ఓ నిధులను విత్‌డ్రా చేసుకునే సౌలభ్యం అందుబాటులోకి వస్తుంది. ఏటీఎం కార్డు అందించినంత మాత్రన చందాదారులు తమ మొత్తం కంట్రిబ్యూషన్ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునేందుకు యాక్సెస్ ఉండదు. పీఎఫ్ ఖాతాలోని నగదు నిలువ ఆధారంగా ఉపసంహరణ పరిమితిని ఏర్పాటు చేస్తారు. పరిమితిలోపు ఉపసంహరణలకు గతంలో మాదిరిగానే ఈపీఎఫ్ఓ నుంచి ముందస్తు అనుమతి అవసరం ఉండదు. ముఖ్యంగా ఎలాంటి ఫారమ్స్ నింపే అవకాశం లేకుండా, అలాగే పీఎఫ్ ఆఫీస్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా పీఎఫ్ ఖాతాలోని సొమ్మును విత్ డ్రా చేసుకోవచ్చు. అలాగే ఉపాధి అవకాశాల విషయానికి వస్తే ఇటీవల కాలంలో ఉపాధి అవకాశాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించిందని, 2014 నుంచి 2024 వరకు నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో 17.19 కోట్ల మందికి ఉపాధి లభించిందని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవ్య తెలిపారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉపాధి గణాంకాలతో పోలిస్తే ఈ సంఖ్య ఆరు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఒక్క 2023-2024 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా సుమారు 4.6 కోట్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 మధ్య కాలంలో ఉపాధి 16 శాతం తగ్గిందని పేర్కొన్నారు. అయితే ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ ఉపాధి 2014 నుంచి 2023 మధ్య 19 శాతం పెరిగిందని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో బ్లాక్ చెయిన్ సిటీ..




తెలంగాణలో బ్లాక్ చైన్ సిటీని ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి డి శ్రీధర్ బాబు అన్నారు. ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలనే అంశంపై ఇప్పటికే సంబంధిత పరిశ్రమలు, నిపుణులతో సంప్రదిం పులు ప్రారంభించామని వెల్లడించారు. శుక్రవారం మాదాపూరలో డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్ రంగంలో భారీగా ఉపాధి కల్పిస్తున్న 'సెంటిలియన్ నెట్ వర్క్ట అండ్ హెచ్‌సి రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్' నూతన క్యాంపస్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'కొత్త సాంకేతికల ఆవిష్కరణలో తెలంగాణను నంబర్ వన్‌గా నిలిచేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఆయా రంగాల్లో తెలంగాణ యువతకు స్కిల్స్ యూనివర్సిటీ, పరిశ్రమల సహకారంతో శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఫ్యూచర్ సిటీలో నిర్మించ తలపెట్టిన ఎఐ యూనివర్సిటీకి త్వరలో శంఖుస్థాపన చేయబోతున్నాం. ప్రత్యేకంగా క్వాంటం కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ప్రారంభించబోతున్నాం' అని తెలిపారు. ఇటీవలి కాలంలో కీలకంగా మారిన డ్రోన్ టెక్నాలజీపై తెలంగాణ యువతకు ప్రత్యేకంగా శిక్షణను ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు.




## జోమోటా అంబులెన్స్ సేవలు


జోమోట యాజమాన్యంలోని క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్లింక్ ఇట్ 10 నిమిషాలో అంబులెన్స్ సేవను ప్రకటించింది. దీంతో తన కిరాణా మరియు ప్రింట్ అవుట్ డెలివరీలకు మించి విస్తరించాలని చూస్తోంది. గురుగ్రామ్‌లో ఐదు అంబులెన్స్‌లతో ఈ సేవ ప్రారంభమవుతుందని సీఈఓ అల్బిందర్ ధిండ్సా తెలిపారు. "మేము మరిన్ని ప్రాంతాలకు సేవను విస్తరింపజేసినప్పుడు, మీరు బ్లింక్ ఇట్ యాప్ ద్వారా బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌ను బుక్ చేసుకునే ఎంపికను చూడటం ప్రారంభిస్తారు" అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. లాభమే లక్ష్యంగా ఈ సదుపాయాన్ని ప్రారంభించలేదని, వచ్చే రెండేళ్లలో అన్ని ప్రధాన నగరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ధింసా చెప్పారు. క్లిష్టమైన వైద్య అవసరాల సమయంలో వాహనాలు పొందడం చాలా కష్టంగా ఉంటుంది.

## సిగ్నిఫై కొత్తగా ఫిలిప్స్ విటా అప్ ఆవిష్కరణ



ప్రముఖ లైటింగ్ ఉత్పత్తుల తయారీ కంపెనీ సిగ్నిఫై భారత్‌లో ఫిలిప్స్ విటాఅప్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఫిలిప్స్ విటాఅప్ విటమిన్ డి ఉత్పత్తిని ప్రేరేపించేందుకు కాంతిని ఉపయోగించడం ద్వారా ఆరోగ్యాన్ని, శ్రేయస్సును ప్రోత్సహిస్తుందని పేర్కొంది. ఈ వినూత్న లైటింగ్ ఉత్పత్తి చాలా కాలం పాటు ఇండోర్ సెట్టింగ్‌లో యువిబిని తక్కువ తీవ్రత డోస్‌ను అందించడం ద్వారా వ్యక్తిగత శ్రేయస్సుకు మద్దతుగా నిలుస్తుందని పేర్కొంది. ప్రపంచ జనాభాలో దాదాపు 50 శాతం విటామిన్ డి లోపంతో బాధపడుతున్నారని పరిశోధనలు పేర్కొంటున్నాయి. సాంకేతికతను ఉపయోగించి, విటమిన్ డి స్థాయిలను పెంచడంలో తక్కువ తీవ్రత యువిబి ఎక్స్‌పోజర్ ప్రభావాన్ని ప్రదర్శించిందని పేర్కొంది.





# బిజినెస్







## విదేశీ మారకం నిల్వల్లో ఆగని పతనం

భారత విదేశీ మారకం నిల్వల పతనం కొనసాగుతోంది. వరుసగా నాలుగో వారంలోనూ క్షీణించాయి. ప్రస్తుత ఏడాది డిసెంబర్ 27తో ముగిసిన వారంలో మారకం నిల్వలు 4.1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.35వేల కోట్లు విలువ) తరిగిపోయి 640.28 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. దీంతో ఎనిమిది నెలల కనిష్టానికి పడిపోయినట్లయ్యిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఓ రిపోర్ట్‌లో తెలిపింది. అంతకు ముందు మూడు వారాల్లో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 13.7 బిలియన్ డాలర్లు పైగా క్షీణించాయి. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 85 దిగువకు పడిపోవడంతో విదేశీ మారకం నిల్వలపై ఒత్తిడి తీవ్రంగా పెరిగింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల భారీగా తరలిపోవడంతో పాటుగా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో జిడిపి వృద్ధి దాదాపు రెండేళ్ల కనిష్టానికి దిగజారడం, రూపాయి విలువ పడిపోవడం విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ నెలాఖరులో పారెక్స్ రిజర్వ్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి. కేవలం గడిచిన మూడు నెలల్లోనే రూ.5.20 లక్షల కోట్ల విలువ చేసే 65 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడం ఆందోళనకరం. డిసెంబర్ 27 నాటి వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 551.9 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. బంగారం రిజర్వులు 541 మిలియన్ డాలర్లు తగ్గి 66.268 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) వద్ద భారత్ రిజర్వ్ నిల్వలు యథాతథంగా 4.217 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు భారీగా క్షీణించనున్నాయి. దీంతో విదేశీ రుణాలు, వాణిజ్య చెల్లింపులకు కటకట ఏర్పడే ప్రమాదం ఉంది.

## పూర్తి స్థాయి బడ్జెట్ ఎప్పుడు ప్రవేశపెడతారు?



మూడు సారి మోడీ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు పూర్థి స్థాయిలో యూనియన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఎన్నికలకు ముందు మధ్యంత బడ్జెట్ ప్రవేశపెట్టగా, ఇప్పుడు పూర్త స్థాయిలో బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇటీవలి సంవత్సరాల సంప్రదాయాన్ని అనుసరించి ఫిబ్రవరి 1, 2025న కేంద్ర బడ్జెట్ 2025 పార్లమెంట్‌లో సమర్పించే అవకాశం ఉంది. ప్రభుత్వం నుండి అధికారిక ధృవీకరణ లేనప్పటికీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మోడీ 3.0 ప్రభుత్వం రెండవ పూర్తి స్థాయి బడ్జెట్‌ను వచ్చే నెల మొదటి తేదీన ప్రవేశపెట్టే అవకాశం ఉంది. యూనియన్ బడ్జెట్ 2025 ప్రకటన భారతీయ స్టాక్ మార్కెట్ ఫిబ్రవరి 1న శనివారం అయినప్పటికీ తెరిచి ఉంటుంది .యూనియన్ బడ్జెట్ సమర్పణ కారణంగా, ఎక్స్ఛేంజ్ ఫిబ్రవరి 1, 2025న ప్రత్యక్ష ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహిస్తుందని ఎక్స్ఛేంజీలు సర్క్యులర్‌లో పేర్కొన్నాయి. అన్ని శని, ఆదివారాల్లో భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలు సాధారణంగా మూసి ఉంటాయి. గతంలో శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భాలు ఉన్నాయి. ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు కేంద్ర బడ్జెట్ 2025ను సమర్పించే అవకాశం ఉంది. ఇది ఆరు వార్షిక, రెండు మధ్యంతర బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన మంత్రి.. ఇప్పుడు మరోసారి బడ్జెట్ సమర్పించనుంది. యూనియన్ బడ్జెట్ 2025 సమీపిస్తున్న కొద్దీ, ఆదాయపు పన్ను మినహాయింపు కోసం జీతాలు తీసుకునే వ్యక్తులలో అంచనాలు పెరుగుతున్నాయి. వార్షిక బడ్జెట్ ఆధారిత పన్ను మార్పులు తరచుగా దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికకు అంతరాయం కలిగిస్తాయని టాక్స్‌పానర్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో సుధీర్ కౌశిక్ పేర్కొన్నారు. పొదుపు చేయని వారి కోసం ఖర్చును ప్రోత్సహించడానికి కొత్త పన్ను విధానం రూపొందించబడినప్పటికీ, పొదుపుపై ??దృష్టి సారించిన పన్ను చెల్లింపుదారులు కూడా వారి ప్రస్తుత ప్రణాళికలను కొనసాగించడానికి అనుమతించడం చాలా కీలకమన్నారు. భవిష్యత్ ఆర్థిక బాధ్యతలను పరిష్కరించేందుకు పన్ను చెల్లింపుదారులు, వారి సలహాదారులు తమ అవసరాలకు సరిపోయే విధానాన్ని ఎంచుకోవాలన్నారు. లేకుంటే పన్ను విధానం ఈ ఎంపికను బలహీనపరుస్తుందని, మరింత ప్రజాస్వామ్య విధానం పన్ను చెల్లింపుదారులు తమకు ఏది ఉత్తమమో నిర్ణయించుకోవడానికి అనుమతిస్తుందన్నారు.

## నూతన కనిష్టానికి రూపాయి



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించి.. నూతన రికార్డ్ కనిష్టానికి పడిపోయింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ నాలుగు పైసలు పతనమై డాలర్‌తో 85.79 కనిష్ట స్థాయికి దిగజారింది. భారత కరెన్సీ చరిత్రలోనే ఇది మరో అత్యంత కనిష్టం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ బలహీనంగా ప్రారంభమై.. ఇంట్రాడేలో ఏకంగా 85.80 రికార్డ్ కనిష్ట స్థాయిని తాకింది. గురువారం సెషన్‌లోనూ 11 కోల్పోయి 85.75 వద్ద ముగిసింది. డిసెంబర్ 27న ఇంట్రాడేలో 85.80 కనిష్టాన్ని తాకి.. జీవితకాల కనిష్టాన్ని చవి చూసింది. దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, పేలవ ఎగుమతుల తీరు, దిగుమతులు పెరగడం తదితర అంశాలు రూపాయి విలువను క్షీణించేలా చేస్తున్నాయి.

## పీఎఫ్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్.




భారతదేశంలోని ఉద్యోగులకు పీఎఫ్ ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యంగా పదవీ విరమణ తర్వాత ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలను కల్పించేందుకు ఈపీఎఫ్ఓ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అయితే తాజాగా ఈపీఎఫ్ఓ గురించి కేంద్రం కీలక ప్రకటన చేసింది.

ఈపీఎఫ్ఓ చందాదారులకు కోసం ఈ ఏడాది మే-జూన్ నాటికి కొత్త ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) మొబైల్ అప్లికేషన్, డెబిట్ కార్డ్ సౌకర్యాన్ని అందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవియా ఇటీవల విలేకరులకు తెలిపారు. ఈపీఎఫ్ఓ 3.0 కోసం ఇప్పటికే ఉన్న ఈపీఎఫ్ఓ 2.0 ఐటీ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈపీఎఫ్ఓ 3.0 యాప్ మే-జూన్ నాటికి ప్రారంభించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ యాప్ ద్వారా చందాదారులు బ్యాంకింగ్ సౌకర్యాలను పొందవచ్చని, ముఖ్యంగా విత్‌డ్రా చేసుకోవడం మరింత సులువు అవుతుందని పేర్కొన్నారు. ఈ సౌకర్యాలను వినియోగదారులకు అందబాటులోకి తెచ్చేందుకు ఆర్బీఐ, ఆర్థిక మంత్రిత్వ శాఖల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలు సఫలం అయిత ఇకపై చందాదారులు డెబిట్ కార్డుల ద్వారా ఏటీఎం నుంచి ఈపీఎఫ్ఓ నిధులను విత్‌డ్రా చేసుకునే సౌలభ్యం అందుబాటులోకి వస్తుంది. ఏటీఎం కార్డు అందించినంత మాత్రన చందాదారులు తమ మొత్తం కంట్రిబ్యూషన్ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునేందుకు యాక్సెస్ ఉండదు. పీఎఫ్ ఖాతాలోని నగదు నిలువ ఆధారంగా ఉపసంహరణ పరిమితిని ఏర్పాటు చేస్తారు. పరిమితిలోపు ఉపసంహరణలకు గతంలో మాదిరిగానే ఈపీఎఫ్ఓ నుంచి ముందస్తు అనుమతి అవసరం ఉండదు. ముఖ్యంగా ఎలాంటి ఫారమ్స్ నింపే అవకాశం లేకుండా, అలాగే పీఎఫ్ ఆఫీస్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా పీఎఫ్ ఖాతాలోని సొమ్మును విత్ డ్రా చేసుకోవచ్చు. అలాగే ఉపాధి అవకాశాల విషయానికి వస్తే ఇటీవల కాలంలో ఉపాధి అవకాశాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించిందని, 2014 నుంచి 2024 వరకు నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో 17.19 కోట్ల మందికి ఉపాధి లభించిందని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవ్య తెలిపారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉపాధి గణాంకాలతో పోలిస్తే ఈ సంఖ్య ఆరు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఒక్క 2023-2024 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా సుమారు 4.6 కోట్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 మధ్య కాలంలో ఉపాధి 16 శాతం తగ్గిందని పేర్కొన్నారు. అయితే ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ ఉపాధి 2014 నుంచి 2023 మధ్య 19 శాతం పెరిగిందని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో బ్లాక్ చెయిన్ సిటీ..




తెలంగాణలో బ్లాక్ చైన్ సిటీని ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి డి శ్రీధర్ బాబు అన్నారు. ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలనే అంశంపై ఇప్పటికే సంబంధిత పరిశ్రమలు, నిపుణులతో సంప్రదిం పులు ప్రారంభించామని వెల్లడించారు. శుక్రవారం మాదాపూరలో డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్ రంగంలో భారీగా ఉపాధి కల్పిస్తున్న 'సెంటిలియన్ నెట్ వర్క్స్ అండ్ హెచ్‌సి రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్' నూతన క్యాంపస్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'కొత్త సాంకేతికల ఆవిష్కరణలో తెలంగాణను నంబర్ వన్‌గా నిలిచేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఆయా రంగాల్లో తెలంగాణ యువతకు స్కిల్స్ యూనివర్సిటీ, పరిశ్రమల సహకారంతో శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఫ్యూచర్ సిటీలో నిర్మించ తలపెట్టిన ఎఐ యూనివర్సిటీకి త్వరలో శంఖుస్థాపన చేయబోతున్నాం. ప్రత్యేకంగా క్వాంటం కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ప్రారంభించబోతున్నాం' అని తెలిపారు. ఇటీవలి కాలంలో కీలకంగా మారిన డ్రోన్ టెక్నాలజీపై తెలంగాణ యువతకు ప్రత్యేకంగా శిక్షణను ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు.




## జోమోట అంబులెన్స్ సేవలు

జోమోట యాజమాన్యంలోని క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్లింక్ ఇట్ 10 నిమిషాలో అంబులెన్స్ సేవను ప్రకటించింది. దీంతో తన కిరాణా మరియు ప్రింట్ అవుట్ డెలివరీలకు మించి విస్తరించాలని చూస్తోంది. గురుగ్రామ్‌లో ఐదు అంబులెన్స్‌లతో ఈ సేవ ప్రారంభమవుతుందని సీఈఓ అల్బిందర్ ధిండ్సా తెలిపారు. "మేము మరిన్ని ప్రాంతాలకు సేవను విస్తరింపజేసినప్పుడు, మీరు బ్లింక్ ఇట్ యాప్ ద్వారా బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌ను బుక్ చేసుకునే ఎంపికను చూడటం ప్రారంభిస్తారు" అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. లాభమే లక్ష్యంగా ఈ సదుపాయాన్ని ప్రారంభించలేదని, వచ్చే రెండేళ్లలో అన్ని ప్రధాన నగరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ధింసా చెప్పారు. క్లిష్టమైన వైద్య అవసరాల సమయంలో వాహనాలు పొందడం చాలా కష్టంగా ఉంటుంది.

## సిగ్నిఫై కొత్తగా ఫిలిప్స్ విటా అప్ ఆవిష్కరణ



ప్రముఖ లైటింగ్ ఉత్పత్తుల తయారీ కంపెనీ సిగ్నిఫై భారత్‌లో ఫిలిప్స్ విటాఅప్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఫిలిప్స్ విటాఅప్ విటమిన్ డి ఉత్పత్తిని ప్రేరేపించేందుకు కాంతిని ఉపయోగించడం ద్వారా ఆరోగ్యాన్ని, శ్రేయస్సును ప్రోత్సహిస్తుందని పేర్కొంది. ఈ వినూత్న లైటింగ్ ఉత్పత్తి చాలా కాలం పాటు ఇండోర్ సెట్టింగ్‌లో యువిబిని తక్కువ తీవ్రత డోస్‌ను అందించడం ద్వారా వ్యక్తిగత శ్రేయస్సుకు మద్దతుగా నిలుస్తుందని పేర్కొంది. ప్రపంచ జనాభాలో దాదాపు 50 శాతం విటామిన్ డి లోపంతో బాధపడుతున్నారని పరిశోధనలు పేర్కొంటున్నాయి. సాంకేతికతను ఉపయోగించి, విటమిన్ డి స్థాయిలను పెంచడంలో తక్కువ తీవ్రత యువిబి ఎక్స్‌పోజర్ ప్రభావాన్ని ప్రదర్శించిందని పేర్కొంది.



# సినిమా





## ధిమాకున్నోడు చేయాలే..

### ఆసక్తికరంగా సత్యరాజ్ త్రిబాణధారి బార్బరిక్ టీజర్

బాహుబలి ఫేం సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్ మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షేర్ చేసిన టైటిల్ గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు సత్యరాజ్ పోషిస్తున్న డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్ర లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్ లాంచ్ చేశారు మేకర్స్. స్వీయ నాశనానికి మూడు ద్వారాలున్నాయంటూ మొదలైంది టీజర్. గిది నువ్వో నేనో చేసే పని కాదు.. ధిమాకున్నోడు చేయాలే. ఒకడు తాచుపాము తోకను తొక్కాడు. ఆ పాము తొక్కినవాడిని కాటేయబోతుంది. మరి తొక్కించిన వాడి సంగతేంటి..? అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సత్యరాజ్ బార్బరిక్ పాత్రలో జీవించేశాడని టీజర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని టాలీవుడ్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా నిర్మిస్తున్నారు. పోషిస్తున్నారు. ఈ సినిమా భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా వస్తోంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తోపాటు మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్ర ఇంట్రడక్షన్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది.

## పుష్పకు బెయిల్..




అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు తీర్పు వెలువరించింది. గతంలో ఇరువైపుల వాదనలు ముగియగా.. న్యాయస్థానం తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ కేసులో అల్లు అర్జున్ కి పూర్తి ఊరటను ఇస్తూ.. రెగ్యులర్ నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ న్యాయవాది వాదనలను విన్న న్యాయస్థానం.. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్‌పై %దీచీూ% యాక్ట్ 105 వర్తించదని ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో అల్లు అర్జున్ ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ కారణం కాదని వాదించారు. సంఘటన జరిగిన ప్రాంతానికి, అల్లు అర్జున్ వచ్చిన ప్రాంతానికి 30 మీటర్లు దూరం ఉందని కోర్టుకు వివరించారు న్యాయవాది. అయితే, అల్లు అర్జున్ రావడం వలనే తోపులాట జరిగి, తొక్కిసలాట జరిగిందని పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. అల్లు అర్జున్ రాకపోతే ఈ సంఘటన జరిగి ఉండేది కాదున్నారు పీపీ. అల్లు అర్జున్ పలుకుబడి ఉన్న వ్యక్తి అని.. అతనికి బెయిల్ మంజూరు చేస్తే కేసు విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉందని పీపీ వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు ధర్మాసనం.. అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. రూ. 50 వేలు, రెండు పూచికత్తులపై ఈ బెయిల్ మంజూరు చేసింది. కాగా, ప్రస్తుత అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు.

### నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ ఎఫెక్ట్..

## ఏంటీ చిరంజీవి విశ్వంభర టీం మారిందా?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. గతేడాది విడుదల చేసిన టీజర్‌పై నెగెటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో విశ్వంభర టీం ఒరిజినల్ సీజీ టీంను మార్చేసిందట. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చేస్తుండగా మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. మరి ఇదే నిజమైతే విశ్వంభర ట్రైలర్‌ను ఎలా కట్ చేయబోతున్నారన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారనుండడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించగా.. పలు కారణాల వల్ల వాయిదా పడ్డది. కొత్త డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై అంచనాలు పెంచడమే కాకుండా సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. విశ్వంభర వీఎఫ్‌ఎక్స్ పార్ట్ ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.



## కోనసీమ అందాల మధ్య..

### బెల్లంకొండ భైరవం నుంచి ఓ వెన్నెల లిరికల్

బెల్లంకొండ శ్రీనివాస్ అదితీశంకర్ కాంబోలో వస్తోన్న చిత్రం భైరవం ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో నారా రోహిత్ , మంచు మనోజ్ ఇతర లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి ఓ వెన్నెల సాంగ్ అప్‌డేట్ లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా న్యాచురల్ స్టార్ నాని భైరవం నుంచి అందమైన ఓ వెన్నెల ట్రాక్‌ను విడుదల చేశారు. ఈ పాట గుండెలోన చప్పుడే లవ్వు గంట కొట్టెరో.. నేలపైన అడుగులే కొత్త స్టెప్పులేసెరో అంటూ కోనసీమ అందాల మధ్య సాగుతూ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుందని హింట్ ఇచ్చేస్తుంది. తిరుపతి జావన రాసిన ఈ పాటను అనురాగ్ కులకర్ణి, యామిని ఘంటసాల పాడారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఒక పక్క కోనసీమ అందాలు.. ఇంకో పక్క క్యూట్ లవ్ ట్రాక్ మూవీ లవర్స్‌ని ఆకట్టుకుంటున్నాయి. భైరవం నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు పోస్టర్లు క్లారిటీ ఇచ్చేశాయి. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

